విశాలాంధ్ర

ప్రకాశం
బాపట్ల

మంగళవారం 23 జూలై 2024 8 పేజీలు

బ్రిడ్జి పనులు పూర్తిచేయండి

బకింగ్ హాం కెనాల్‌పై బ్రిడ్జిని పరిశీలించిన కలెక్టర్

విశాలాంధ్ర-ఒంగోలు :

ఒంగోలు-కొత్తపట్నం రహదారిలోని బకింగ్ హాం కెనాల్‌పై నిర్మించిన బ్రిడ్జిని సోమవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ ఎ. తమీమ్ అన్సారియా, రహదారులు, భవనాల శాఖ ఇంజనీరింగ్ అధికారులతో కలిసి పరిశీలించారు. బ్రిడ్జి నిర్మాణం ఎస్టిమేషన్స్, చేపట్టిన పనులు తదితర వివరాలను ఆర్ అండ్ బి అధికారులను అడిగి తెలుసుకున్నారు. పెండింగ్‌లో వున్న బ్రిడ్జి సేఫ్టీ వాల్,

పనులను త్వరితగా పూర్తి చేయాలని ఆర్.అండ్ బి అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అనంతరం కొత్తపట్నం మండల కేంద్రంలో చేపట్టి అసంపూర్తిగా వున్న రోడ్ల నిర్మాణ పనులను పరిశీలించి, పెండింగ్‌లో వున్నరోడ్డు నిర్మాణ పనులను, డివైడర్ పనులను త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్, అధికారులను ఆదేశించారు. కలెక్టర్ వెంట ఆర్ అండ్ బి ఎస్ఈ దేవానందం, ఈ.ఈ గోపినాయక, తహసీల్దార్ హేమంత్ పాల్గొన్నారు.

సూరారెడ్డిపాలెం ఆర్అండ్‌బి రోడ్డు పరిశీలన టంగుటూరులో..

టంగుటూరు మండలం సూరారెడ్డిపాలెం గ్రామం వద్ద రైల్వే క్రాసింగ్ 199 నెంబర్ వద్ద నిర్మించిన రైల్వే ఓవర్ బ్రిడ్జి ప్రదేశాన్ని సోమవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా పరిశీలించారు. ఈ సందర్భంగా బ్రిడ్జి నిర్మాణ పనులను ప్రారంభించాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. అంచనా వ్యయం వివరాలను ఆర్అండ్‌బి అధికారులను అడిగి తెలుసు కున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి ఎస్ ఈ దేవానందం, ఈఈ గోపి నాయక్ పాల్గొన్నారు.

ప్రజా ఫిర్యాదుల పరిష్కారమే లక్ష్యం

ఎస్పీ ఏఆర్ దామోదర్

విశాలాంధ్ర-ఒంగోలు : ప్రజల నుండి వచ్చే ఫిర్యాదులను పరిష్కరించుట కొరకు ప్రజా సమస్యల పరిష్కార వేదిక"(పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెస్సల్ సిస్టమ్) కార్యక్రమంను సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ నిర్వహిం చారు. ఈ కార్యక్రమం ద్వారా జిల్లాలో వివిధ ప్రాంతాల నుండి విచ్చేసిన ఫిర్యాదిదారుల యొక్క వ్రాతపూర్వక వినతులను ఎస్పీ స్వీకరించి వారితో ముఖాముఖిగా మాట్లాడి వారి ఫిర్యాదుల పూర్వాపరాలు అడిగి తెలుసుకుని వాటిని చట్టపరిధిలో పరిష్కరిస్తామని వారికి భరోసా కల్పించారు. అందిన ఆయా ఫిర్యాదులపై ఎస్పీ సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులతో మాట్లాడి ఆ ఫిర్యాదులపై తక్షణ విచారణ చేపట్టి, చట్ట ప్రకారం చర్యలు తీసుకొని భాధితులకు న్యాయం అందించాలని, ఫిర్యాదులపై అలసత్వం వహించకుండా నిర్ణీత గడువులో లక్ష్యంగా పరిష్కరించాలని అధికారులను ఎస్పీ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో భూ/ఆర్థిక తగాదాలు, కుటుంబ సమస్యలు, అత్తరింటి వేదింపులు, జాబ్ మోసాలు మొదలగు ఫిర్యాదులు ఉన్నాయి. ఈ కార్య క్రమంలో అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) కె.నాగేశ్వరరావు, అడిషనల్ ఎస్పీ (క్రైమ్) ఎస్.వి శ్రీధర్ రావు, ప్యానెల్ అడ్వకేట్ బివి.శివరామకృష్ణ, ప్రజా సమస్యల పరిష్కార వేదిక ఎస్సైలు పాల్గొన్నారు.

ఫిర్యాదులను సత్వరం పరిష్కరించాలి : కలెక్టర్ 2 లో..

దేవుడి మాన్యం భూమిని దళితులకు ఇవ్వండి

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : దేవుడు మాన్యం భూమిని దళితులకు ఇవ్వాలని సీపీఐ జిల్లా కార్యదర్శి తన్నీరు సింగరకొండ దళితులతో కలిసి సోమవారం కలెక్టరేట్లో జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో కలెక్టర్ జె.వెంకట మురళికి వినతిపత్రం అందజేశారు. జిల్లాలోని బల్లికురువ మండలం కొణిదేన గ్రామ దళిత వాడలో గత 40 సంవత్సరాలు క్రితం దళితులకి రామలింగేశ్వర స్వామి దేవాలయం మాన్యం భూమిని దళితులకు గవర్నమెంట్ వారు ఇచ్చారని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు వల్లేపు నరసింహం తెలిపారు. తన్నీరు సింగర కొండ మాట్లాడుతూ దళిత వాడలో కుటుంబ సభ్యులు సంఖ్య పెరిగాయని ఒక్కొక్క కుటుంబానికి మూడు కుటుంబాలు పెరిగి ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. గవర్నమెంట్ ఇచ్చిన మాన్యం భూమిలో ఇంకా మూడు ఎకరాల భూమి దళిత వాడలో కలిసి ఉన్నదని తెలిపారు. అధికారులు విచారణ చేసి దళితులకి పట్టాలు ఇప్పించ వలసినదిగా సింగర కొండ కోరారు. ఈ కార్య క్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జెబి శ్రీధర్, బండి భూషణ్ రావు తదితరులు పాల్గొన్నారు.

పంద్రాగస్టు వేడుకలను ఘనంగా నిర్వహిద్దాం

- కలెక్టర్ జె.వెంకట మురళి
- కవాతు మైదానం పరిశీలన
- ఏర్పాట్లు సిద్ధం చేయాలని అధికారులకు ఆదేశం

విశాలాంధ్ర - బాపట్ల : స్వాతంత్ర దినోత్సవాన్ని జిల్లాలో ఘనంగా జరపాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. స్వాతంత్ర దినోత్సవం నిర్వహణపై జిల్లా అధికారులతో స్థానిక కలెక్టరేట్లో సోమవారం ఆయన సమావేశం నిర్వహించారు. అనంతరం జిల్లా కలెక్టర్ వెంకట మురళి,జిల్లా ఎస్పీ తుషార్ డూడీ, జిల్లా సంయుక్త కలెక్టర్ బి.సుబ్బారావు కలిసి పోలీస్ కవాతు మైదానాన్ని పరిశీలించారు. స్వాతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించడానికి ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. పంద్రాగస్టు రోజున వర్షాలు కురిసినప్పటికీ వేడుకలకు ఆటంకం లేకుండా చూసుకోవాలని అధికారులకు ఆయన పలు సూచనలు చేశారు. వేడుకల నిర్వహణ కొరకు పోలీస్ కవాతు మైదానాన్ని ముస్తాబు చేయాలన్నారు. వేడుకలు ప్రారంభించే జాతీయ పతాకావిష్కరణ, పోలీస్ కవాతు నుంచి జాతీయ గీతాలాపన కార్యక్రమం వరకు చేపట్టే అన్ని అంశాలపై ఆయన క్షుణ్ణంగా సమీక్షించారు. విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలన్నారు. వేడుకలలో ఎలాంటి సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా అభివృద్ధిని చాటి చెప్పేలా శకటాల ప్రదర్శన ఉండాలన్నారు. ప్రజా ప్రతినిధులను ఘనంగా ఆహ్వానించాలన్నారు. వేడుకలకు హాజరయ్యే ప్రేక్షకులు, చిన్నారులకు తాగు నీటి సమస్య రానివ్వరాదన్నారు. వేదిక ఏర్పాటు, అలంకరణపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఆహూతులను అలరించేలా సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. మైదాన ప్రాంగణం పరిశు భ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సంబంధితశాఖ అధికారులను ఆయన ఆదేశించారు. వర్షపు నీరు గ్రౌండ్‌లో నిలువకుండ తీసుకోవలసిన ముందస్తు చర్యల గురించి, వేదికను ఏవిధంగా అలంకరించాలి, శకటాలు ఏ వైపు నుండి గ్రౌండ్‌లోకి ప్రవేశించాలి,పోలీస్ కవాతు నిర్వహించే ట్రాక్‌ను మరింత సుందరంగా తీర్చిదిద్దడానికి తీసుకోవలసిన చర్యల గురించి జిల్లా అధికారులతో చర్చించి తగిన సూచనలు చేశారు. స్వాతంత్ర వేడుకలు జయప్రదంగా నిర్వహించడానికి అధికారులంతా సమన్వయంతో అడుగులు ముందుకు వేయాలని జిల్లా ఎస్పీ తుషార్ డూడీ చెప్పారు. వేడుకలు వైభవంగా జరపడానికి అన్ని విభాగాల అధికారులంతా సిద్ధంగా ఉండాలన్నారు. జిల్లా రెవిన్యూ అధికారి సిహెచ్ సత్తిబాబు,బాపట్ల ఆర్డీవో జి.రవీందర్, అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

జగన్ భవిష్యత్తు అంతా అంధకారం

మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి

విశాలాంధ్ర-ఒంగోలు : ప్రజలు ప్రజాస్వామ్యాన్ని కాపాడారు కాబట్టే ఎన్నికల్లో జగన్‌కి ప్రతిపక్ష హోదా కూడా ఇవ్వకుండా వైసీపీని చిత్తుచిత్తుగా ఓడించారని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి అన్నారు. సోమవారం ఆయన అమరావతిలో మీడియాతో మాట్లాడుతూ ఐదేళ్లపాటు రాష్ట్రంలో అరాచక పాలన సాగించిన జగన్ రెడ్డి నేడు మెడలో నల్ల కండువాలు వేసుకుని నిరసన తెలపడం విడ్డూరం. అసెంబ్లీలో అరగంట సేపు కూడా కూర్చోకుండా బయటికి వెళ్లి ప్రజాస్వామ్యాన్ని కాపాడండంటూ నిరసన తెలపడం విడ్డూరం. ప్రజలు ప్రజాస్వామ్యాన్ని కాపాడబట్టే టిడిపిని గెలిపించి వైసీపీకి ప్రతిపక్ష హోదా కూడా లేకుండా ఓడించారు. కానీ ఇప్పుడు జగన్ మాత్రం ప్రజలు ఇవ్వని ప్రతిపక్ష హోదా తనకు కావాలనడం సిగ్గుచేటు. నలుగురు ఎమ్మెల్యేలను లాక్కుంటే చంద్రబాబు నాయుడుకు ప్రతిపక్ష హోదా కూడా లేకుండా పోతుందని నాడు అసెంబ్లీలో మాట్లాడిన మాటలు జగన్ మర్చి పోయారా ? జగన్ జీవితమంతా మాట తప్పడం మడమ తిప్పడమే. జగన్ భవిష్యత్తు అంతా అంధకారమయమే అందుకే నల్ల కండువాలతో నిరసన తెలుపుతున్నాడు. పిచ్చి ప్రేలాపనలు మాని బాధ్యత గల ప్రజా ప్రతినిధిగా సభ సజావుగా జరిగేందుకు సహకరించాలని డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి అన్నారు.

పండ్ల తోటలపై రైతులకు అవగాహన

విశాలాంధ్ర-వెలిగండ్ల : మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నందు పండ్ల తోటల పెంపకం నందు మంజూరు అయిన రైతులకు శిక్షణ నిర్వహించారు. ఎంపీడీఓ రామచంద్రయ్య ఉపాధి హామీ పథకం లో రైతులకు పూర్తి సబ్సిడీ తో పండ్ల తోటల పెంపకం కొరకు ప్రోత్సాహకాలు ఇస్తున్నందున సన్న చిన్న కారు, మధ్యతరగతి రైతులు ఉపయోగించు కోవలసినదిగా కోరడమైనది. హార్టికల్చర్ అధికారిని అంజలి మాట్లాడుతూ పండ్ల తోటల పెంపకం చేపట్టే రైతులు నాటే సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలు, చీడ పిడల నివారణ కొరకు చేపట్టవలసిన చర్యలు, అధిక దిగుబడి పొందేలా సూచనలు చేయడం జరిగింది. ఉపాధి హామీ పథకం ఏపీవో శ్రీనివాస్ నాయక్ మాట్లాడుతూ రైతులకు మహాత్మా గాంధీ ఉపాధి పథకం ద్వారా సంక్రమించే ఉపయోగాలు వివరించటం జరిగింది. ఏపీ ఎంపిఐ ఏరియా అధికారిసత్యప్రకాష్, ఈసీ మనోహర్, టిఏ రాజు, శేషయ్య, ఆదినారాయణ పాల్గొన్నారు.

వల్లూరమ్మ హుండీ ఆదాయం లెక్కింపు

విశాలాంధ్ర - టంగుటూరు : ఐదు నెలల్లో వల్లూరమ్మ తల్లి హుండీ ఆదాయం రూ.24.3800 అని వల్లూరమ్మ దేవస్థానం కార్యనిర్వహణాధికారి బి.రమేష్ తెలిపారు. మండలంలోని వల్లూరమ్మ గుడిలో సోమవారం దేవాదాయ ధర్మాదాయ శాఖ పరిశీలకులు సి.హెచ్. వేణు గోపాల్ పర్యవేక్షణలో వల్లూరమ్మ తల్లి హుండీ ఆదాయం లెక్కింపు జరిగింది. ఈ సందర్భంగా వల్లూరమ్మ గుడి దేవస్థానం కార్యనిర్వహణాధికారి బి.రమేష్ మాట్లాడుతూ దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆదేశాలు మేరకు ఐదు నెలలకు వల్లూరమ్మ తల్లి హుండీ లెక్కింపు జరిగింది. ఐదు నెలల్లో వల్లూరమ్మ తల్లికి భక్తులు 24.3800 కానుకలు ఇచ్చారు. ఇరవై నాలుగు లక్షల ముప్పై ఎనిమిది వేల ను దేవస్థానం అభివృద్ధి కి ఖర్చు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం పూజారి. పలువురు సిబ్బంది పాల్గొన్నారు.

ఫిర్యాదులను సత్వరం పరిష్కరించాలి

కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా

విశాలాంధ్ర-ఒంగోలు : ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ(మీకోసం)లో అందిన అర్జీలకు నాణ్యతతో కూడిన సత్వర పరిష్కారాన్ని అందించాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని మీకోసం సమావేశ హాలు నందు ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా అర్జీల స్వీకరణ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా తోపాటు జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాల క్రిష్ణ, డిఆర్వో విశ్వేశ్వర రావు, ఎస్.డి.సీలు వర కుమార్, ఝాన్సీ లక్ష్మిలు హాజరై జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి విజ్ఞప్తులు స్వీకరించారు. జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా మాట్లాడుతూ, దరఖాస్తులను నాణ్యతతోపాటు నిర్దేశం చిన సమయంలో పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలోని వివిధ గ్రామాల నుండి వివిధ సమస్యల పరిష్కారం కోసం అర్జీదారులు అందించిన వినతులను పరిశీలించి నాణ్యతతో వాటి పరిష్కారానికి సంబంధించిన అర్జీని వెబ్ సైట్‌లో అప్ లోడ్ చేయాలని ఆదేశించారు. అర్జీలను నిర్దీత సమయంలోగా పరిష్కరించాలని తెలిపారు. న్యాయ సంబంధమైన సమస్యల అర్జీలను పరిష్కరించడంలో అధికారులు తగు జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. ప్రతి అర్జీని సంబంధిత ప్రధాన అధికారులు వ్యక్తిగతంగా పరిశీలించి ఎండార్స్ మెంట్ ఇవ్వాలని తెలిపారు. జిల్లా కలెక్టర్, ఒక బాలునికి శ్రావణ యంత్రాన్ని అందచేసారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

స్థానిక వనరులతో బోధన అభ్యాసన

విశాలాంధ్ర- సింగరాయకొండ : ప్రభుత్వ పాఠశాలల్లో ఉత్తమ బోధన కొరకు దృశ్య బోధన అభ్యసన పద్ధతులు ఎంతగానో ఉపయోగ పడతాయని కేంద్ర ప్రభుత్వం ప్రత్యేకంగా చేపట్టిన శిక్షా సప్తాహ్ మంచి ఫలితాలు వస్తాయని సింగరాయకొండ మండల విద్యా శాఖ అధికారి కత్తి శ్రీనివాసులు అభిప్రాయ పడ్డారు. సింగరాయకొండ గ్రామ పంచాయతీ శ్రీరాం నగర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన శిక్షా సప్తాహ్ వారోత్సవాన్ని ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా స్కూల్ కాంప్లెక్స్ చైర్మన్ కె.మహాలక్ష్మి పర్యవేక్షించారు. శిక్షా స ప్తాహ్ కార్యక్రమం లో ఉపాధ్యాయులు పాఠశాలల్లో విద్యార్థులకు చేసే విద్యాబోధనకి దృశ్య బోధనోపకరణాల ద్వారా ఏవిధమైన మేలు విద్యాబోధన కి అవకాశం ఉంది విద్యార్థులకు ఏవిధంగా ఉపయోగ కరంగా ఉంటుందో వివరించారు. ఈ విధంగా ప్రతి ప్రాథమిక పాఠశాల లో ఉపాధ్యాయులు తమ విద్యార్థులకు ఉత్తమ బోధన అందించేందుకు టీచింగ్ లెర్నింగ్ పరికరాల ద్వారా విద్యార్థులలో ఉండే మేధస్సు ను వెలికి తీసే అవకాశం ఉందని ఆ దిశగా ఉపాధ్యాయులు విద్యా బోధన చెయ్యాలని కోరారు. శిక్షా సప్తాహ్ కార్యక్రమం లో ప్రదర్శించిన పాత కరెన్సీ నోట్లు, నాణాలు, వివిధ బోధన చార్ట్ లు విద్యార్థులను, తల్లిదండ్రులను, అధికారులను ఆకర్షించాయి. టిఎల్ ఎం ఉపకరణాలను తయారు చేయడం లో చొరవ తీసుకున్న ఉపాధ్యాయులు టి సుజాత, ప్రభాకర్ రెడ్డి లను విద్యాశాఖ అధికారులు అభినందించారు. ఈ కార్యక్రమంలో టి కుమార్, ఎ నాగలక్ష్మి, శ్రావణి, భారతి, సి ఆర్ పి వంశీ, విద్యార్థులు, తల్లి దండ్రులు పాల్గొన్నారు.

గోవింద నామస్మరణతో శ్రీగిరి గిరి ప్రదక్షిణ

విశాలాంధ్ర-ఒంగోలు : ఆషాఢమాసం శ్రవణా నక్షత్రాన్ని పురస్కరించుకుని శ్రీగిరి గిరి ప్రదక్షిణ కమిటీ ఆధ్వర్యంలో అత్యంత శోభాయమానంగా శ్రీగిరి గిరి ప్రదక్షిణ కార్యక్రమం జరిగినది. స్థానిక శ్రీగిరి పాదపీఠం వద్దగల శ్రీ బాపూజీ గోసంరక్షణ సంఘం గోశాల వద్ద నుండి అత్యంత నయన మనోహరంగా అలంకరించిన తేరుపై స్వామివారి ప్రతిమను స్థిరపరచి గోవింద నామాలు చదువుతూ భక్తులు స్థానిక గ్రంథాలయం, కేశవస్వామి పేట, భగీరథ సెంటర్, శర్మ కాలేజ్ క్రికెట్ గ్రౌండ్, గద్దలగుంట మీదుగా శ్రీగిరి శ్రీనివాసుని దర్శించు కొనుటకు శ్రీగిరి చేరారు. శ్రీగిరి పురవీధులు స్వామివారి నామస్మరణతో మార్మోగాయి తొలిక గోసంగంలో గోపూజ నిర్వహించిన భక్తులు శంఖు, చక్ర, తిరునామం, హనుమ గరుత్మంత చిహ్నాలను పట్టుకొని గోమాత ముందు నడువగా కర్పూరపేయంగా మంగళ వాయిద్యాలు మ్రోగుచుండగా గోవింద నామాలు చదువుతూ భక్తులు శ్రీగిరి గిరి ప్రదక్షిణ పూర్తి చేశారు. శ్రీగిరి పై కొలువైన శ్రీవారిని దర్శించి పరవశులయ్యారు. ఈ సందర్భంగా కమిటీ అధ్యక్షులు రాధా రమణ గుప్తా జంధ్యం మాట్లాడుతూ గత సంవత్సరం శ్రావణమాసంలో ప్రారంభించిన అద్వితీయమైన ఆధ్యాత్మిక కార్యక్రమం శ్రీగిరి గిరి ప్రదక్షిణ ఈ ఆషాఢమాసం తో భక్తుల పూర్తి సహకారంతో సంవత్సరం పూర్తి అయినదని ప్రతి ఒక్కరూ ఏ రోజు అయినా గిరి ప్రదక్షిణ చేసిన తరువాత స్వామివారిని దర్శించు కోవాలని తద్వారా ప్రతి ఒక్కరిలో సకారాత్మకమైన ఆలోచనలు ఏర్పడతాయని, ధార్మిక భావాలు మరింతగా ఉద్దీపన చెందుతాయని తెలిపారు. గిరి ప్రదక్షిణ కమిటీ అధ్యక్షులు రాధా రమణ గుప్తా జంధ్యం, కోశాధికారి వలేటి కృష్ణారావు, సహకార్యదర్శి నేరెళ్ల శ్రీనివాసరావు, చలువాది బ్రహ్మయ్య, ధనిశెట్టి రామనాయుడు, నల్లమల్లి కోటి సూర్యనారాయణ పాల్గొన్నారు.

గురువులు త్రిమూర్తి స్వరూపులు

శాస్త్రోక్తంగా గురువులకు పాదపూజ

విశాలాంధ్ర-ఒంగోలు : గురువులు త్రిమూర్తి స్వరూపులని సంస్కార భారతి ప్రకాశంజిల్లా శాఖ ప్రముఖ్ పత్తి రంగమన్నార్ అన్నారు. గురు పౌర్ణమిని పురస్కరించుకొని కేశవస్వామిపేటలోని శ్రీ ప్రసన్న చెన్నకేశవస్వామి వారి దేవస్థానం కల్యాణ మండపంలో నటరాజ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. గురుపౌర్ణమి సందర్భంగా పలువురు గురువులను ఘనంగా సత్కరించారు. నాటకరంగ గురువు కళా ప్రకాశం అధ్యక్షులు చిట్టా వేంకట శివప్రసాద్, సాహిత్య గురువు ప్రకాశంజిల్లా రచయితల సంఘం అధ్యక్షులు పొన్నూరు వేంకట శ్రీనివాసులు, కూచిపూడి నృత్య గురువు నళినీ ప్రియ కూచిపూడి నృత్య కళానికేతన్ అధ్యక్షురాలు ఎస్.వి. శివకుమారి, సంగీత గురువు స్వరరాగ సుధ వ్యవస్థాపక కార్యదర్శి కుందుర్తి శ్రీనివాసమూర్తి, భగవద్గీత శిక్షణ గురువు చేవూరి విజయలక్ష్మిలను ఘనంగా సత్కరించి పాద పూజా కార్యక్రమాన్ని జరిపించారు. నేటితరానికి గురువు ప్రాధాన్యతను తెలియ చెప్పాలనే ఉద్దేశంతో సంస్కార భారతి విశిష్టమైన, ప్రాధాన్యత కలిగిన కార్యక్రమాలను నిర్వహిస్తూ మన సంస్కృతి సంప్రదాయాలకు పెద్దపీట వేస్తుందని పత్తి రంగమన్నార్ అన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఆర్.ఎస్. ఎస్.జిల్లా ప్రముఖ్ చంద్రశేఖర్ డా. ప్రసాద్, రిటైర్డ్ లెక్చరర్ చిరంజీవి, కోటీస్ మాల్ అధినేత నల్లమల్ల కోటి సూర్యనారాయణ, సంస్కార భారతి నిర్వాహకులు ఘోరకవి సంపత్ కుమార్, రామ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. ముందుగా నటరాజస్వామి విగ్రహానికి పూలమాలలు వేసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. కళాకారులు ప్రదర్శించిన కూచిపూడి నృత్య ప్రదర్శన, శాస్త్రీయ సంగీత విభావరి అలరించింది.

'కస్తూర్బా'లో లెక్చరర్ ఉద్యోగాలకు దరఖాస్తులు

విశాలాంధ్ర-ముండ్లమూరు : మండల కేంద్రమైన ముండ్లమూరులోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో తాత్కాలిక ప్రాతిపదికన సబ్జెక్టులు బోధించుటకు అర్హత గల మహిళా లెక్చరర్లనుండి దరఖాస్తుల ఆహ్వాని స్తున్నట్లు కేజీబీవీ ప్రిన్సిపాల్ ఆవుల సునీత సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయ కళాశాలలో ఇంగ్లీషు, గణితం సబ్జెక్టులు ఖాళీగా ఉన్నాయని, అర్హత గల మహిళ లెక్చరర్లు నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఆమె వివరించారు.

శ్రవణ యంత్రం పంపిణీ

విశాలాంధ్ర-ఒంగోలు : సోమవారం గ్రీవెన్స్ హాలులో జరిగిన కార్యక్రమంలో దివ్యాంగ బాలునికి శ్రవణయంత్రమును ప్రకాశం జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా అందజేశారు. మద్దిపాడు మండలం కీర్తిపాడుకు చెందిన మొంద్రు హరినాథ్ పద్మల కుమారుడు స్టీవెన్ (13)పుట్టుకతో వినపడని సమస్యతో బాధపడుతున్నాడు. ఈ సమస్య దైనందిన జీవితంతో పాటు విద్యాభ్యాసానికి తీవ్ర ఇబ్బంది కలిగిస్తుందని స్టీవెన్ తల్లి పద్మావతి గ్రీవెన్స్‌లో జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాలకృష్ణకి విన్నవించుకున్నారు. దీనితో ఆ శాఖ సహాయ సంచాలకులు జి.అర్చన ఆధ్వర్యంలో సిబ్బంది శ్రవణ యంత్రమును సమకూర్చారు. ఈ శ్రవణ యంత్రమును కలెక్టర్ తమీమ్ అన్సారియా చేతుల మీదుగా గ్రీవెన్స్ హాల్లో బాలునికి అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ బాలుడు స్టీవెన్ బాగోగులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాలకృష్ణ గారు, జిల్లా రెవెన్యూ అధికారి విశ్వేశ్వరరావు పాల్గొన్నారు.

'ఎస్ఎస్ వాటర్ సర్వీసింగ్' ప్రారంభించిన 'ఆకుపాటి'

విశాలాంధ్ర-పామూరు : స్థానిక నెల్లూరు రోడ్డు నందు కంప పెంచలయ్య, పిబిండి కార్తీక్ ఏర్పాటు చేసిన నూతన ఎస్ ఎస్ వాటర్ సర్వీసింగ్‌ను సోమవారం ప్రముఖ రియల్ ఎస్టేట్ వ్యాపారి ఆకుపాటి రమణయ్య, పట్టణ రెండో ఎంపీటీసీ ఆకుపాటి వెంకటేష్ లు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఆకుపాటి మాట్లాడుతూ నూతనంగా నూతనముగా ప్రారంభించిన సర్వీసింగ్ దినదిన అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పలువురు మిత్రులు వారి శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.

కౌలు కార్డులతో ఎన్నో ప్రయోజనాలు

వ్యవసాయ అధికారి ప్రసన్న రంగ లక్ష్మి

విశాలాంధ్ర-కొనకనమిట్ల : కౌలు కార్డులతో కౌలు రైతులకు ఎన్నో ప్రయోజనాలు చేకూరుతాయని, మండల వ్యవసాయ అధికారి కె ప్రసన్న రంగ లక్ష్మి అన్నారు. సోమవారం మండలంలోని గొట్లగట్టు, చిన్నమనగుండం, నాగంపల్లి గ్రామాలలోని, రైతు సేవ కేంద్రాల్లో కౌలు కార్డులపై కౌలు రైతులకు అవగాహన కల్పించి మాట్లాడారు. కౌలు కార్డు పొందడం వలన పంటల బీమా, పంట నష్ట పరిహారం, పంటలు నమోదు, బ్యాంకుల ద్వారా రుణం పొందచ్చని ఎస్సీ, ఎస్టీ, బీసీ కౌలు రైతులకు అన్నదాత సుఖీభవ పథకం వర్తిస్తుందన్నారు. కౌలు కార్డు పొందేందుకు వ్యవసాయ భూమి యజమానించి ఆధార్ కార్డు, పట్టాదారు పాస్ పుస్తకం నకలు, ఫోటో జిరాక్స్ కాపీలతో పాటు కౌలు తీసుకునే రైతు, వారి ఆధార్ కార్డు ఫోటో జిరాక్స్ కాపీలను వీఆర్వోకు అందించి కౌలు కార్డు పొందవచ్చు అన్నారు. వారికి పలు సూచనలు సలహాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల వీఆర్వోలు దిలీప్ కుమార్ చెన్నకేశవులు, నాగరాజా, గ్రామ వ్యవసాయసహాయకులు భాష, ప్రశాంత్, ఆదినారాయణ, ఆయా గ్రామాల కౌలు రైతులు పాల్గొన్నారు.

భూములు అన్యాక్రాంతం కాకుండా కాపాడాలి

విశాలాంధ్ర-ముండ్లమూరు : మండలంలోని పూరిమిట్ల గ్రామంలో వాగు పోరంబోకు, అనాదినం భూములు అన్యాక్రాంతం కాకుండా కాపాడాలని సిపిఎం ఆధ్వర్యంలో సోమవారం జరిగిన ప్రజా సమస్యల పరిష్కారం దినం సందర్భంగా తహసిల్దార్ జే మధు బాబుకు వినతిపత్రం అందజేశారు. సిపిఎం మండల కార్యదర్శివెల్లంపల్లి ఆంజనేయులు మాట్లాడుతూ గ్రామానికి చెందిన కొందరు పెత్తందారులు యదేచ్ఛగా వాగు పోరంబోకు, అనాధీనం భూములను ఆక్రమించుకొని పొలం చుట్టూ ఫెన్సింగ్ వేయాలని చూస్తున్నారు. ఆ భూములను భూమి లేని నిరుపేదలకు ఇవ్వాలని కోరారు. అదేవిధంగా మండల పరిషత్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఉపాధి కూలీలకు పనులు కల్పించి పెండింగ్లో ఉన్న బకాయిలను విడుదల చేయాలని అన్నారు. పనులు చేసిన కూలీలకు 15 రోజులలో వేతనం ఇవ్వాలని చట్టం చెబుతున్న, రెండు నెలలు గడిచిన వేతన ఇవ్వకపోవడం శోచనీయమన్నారు. తక్షణమే ఎంపీడీవో కలుగజేసుకొని గ్రామాల్లో ఉపాధి పనులు కల్పించి కూలీలకు నగదు జమ చేయాలని తెలిపారు. గ్రామీణ పేదలకు ఆసరాగా ఉన్న పథకాన్ని ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని, నిరుద్యోగ భృతి ఇవ్వాలని, 30 రోజులు పనిచేసిన ప్రతి కుటుంబానికి పనిముట్లు ఇవ్వాలని, ఉపాధి ప్రదేశంలో మరణిస్తే 10 లక్షలు ఇవ్వాలని, కేంద్ర బడ్జెట్లో ఉపాధి పనికి రెండున్నర లక్ష కోట్లు నిధులు కేటాయించాలని , ప్రతి కుటుంబానికి 209 రోజులు పని కల్పించాలని , రోజు వేతనం 600 ఇవ్వాలని కోరారు. అనంతరం మండల పరిషత్తు కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ సింగంశెట్టి సత్యనారాయణకు సమస్యలతో కూడిన వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కోటి నారాయణ, రామాంజ నేయులు, శ్రీను, జాషువా, ఏసోబు, తదితరులు పాల్గొన్నారు.

'జడా'ను అభినందించిన నాగబాబు

విశాలాంధ్ర -ఒంగోలు : జనసేన అధినేత పవన్ కళ్యాణ్ సూచనలతో ఒంగోలు నగరంలో డొక్కా సీతమ్మ అన్నదాన కార్యక్రమాన్ని చేపడుతున్న జడా బాల నాగేంద్ర యాదవ్‌ను జనసేన కేంద్ర కార్యాలయంలో జనసేన అగ్ర నాయకులు కొణిదల నాగబాబు అభినందించారు. మీరు చేస్తున్న ఈ బృహత్తర కార్యక్రమం చాలా గొప్పదని జనసేన నాయకులందరూ కూడా సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తూ పార్టీకి ప్రజలకు సేవలు అందించాలని తెలిపారు. కొణిదల నాగబాబు జడ బాల నాగేంద్ర యాదవ్ భుజం తట్టి పార్టీ మీకు అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తుందని తెలిపారు. అందరూ కూడా ఇటువంటి సేవా కార్యక్రమాలు చేసి పార్టీకి మంచి పేరు వచ్చేలా చేయాలని తెలిపారు. ఈ అన్నదాన కార్యక్రమాన్ని కొనసాగించాలన్నారు. ఒంగోలు నియోజకవర్గంలో క్రియాశీలక సభ్యత్వాలను విరివిగా నిర్వహించాలని, అలాగే జనసేన వారికి ప్రజలకు సభ్యత్వ నమోదు వివరాలు తెలిపి భారీ సంఖ్యలో నమోదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు రాష్ట్ర అధికార ప్రతినిధి రాయపాటి అరుణ, కాటా సుధాకర్ నాయుడు, మెట్ల రామకృష్ణ, పార్సకోటయ్య తదితరులు కొణిదల నాగబాబును కలిశారు. ఐదవ రోజు డొక్కా సీతమ్మ అన్నదాన కార్యక్రమానికి అతిథిగా బిజెపి నాయకులు మట్ట రాజా వచ్చి రూ.25 వేలు ఆర్థిక సహాయాన్ని వారి స్వహస్తాలతో పేదలకు డొక్కా సీతమ్మ పేరుతో చేస్తున్న అన్నదాన కార్యక్రమానికి అందజేశారు.

ఉపాధి హామీ పెండింగ్ బిల్లులు చెల్లించాలి

విశాలాంధ్ర-పామూరు : ఉపాధి హామీ 12 వారాల పెండింగ్ బిల్లులను ఇవ్వాలని, ఉపాధి కూలీలకు పనులు కల్పించాలని వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు వైవి నారాయణ డిమాండ్ చేశారు. సోమవారం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని ఎంపీడీవో పుట్టారెడ్డికి వినతి పత్రం అందజేశారు. వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు వైవి నారాయణ మాట్లాడుతూ 40 రోజుల నుండి ఉపాధి కూలీలకు పనులు లేక ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే పనులు కల్పించాలని 8 వారాలుగా మండలంలో వేతనాలు లేక కూలీలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. సమ్మర్ అలవాన్స్, పలుగు, పారా, తట్టలకు పారితోషకం లేదని, మండే ఎండలో పనిచేస్తున్న మజ్జిగ, ఓఆర్ఎస్ ప్యాకెట్లు లేవని, మంచినీళ్లకే దిక్కు లేదన్నారు. ఈ పథకాన్ని పేదలకు దక్కనీయకుండా అనేక ఆంక్షలు పెడుతున్నారని వెంటనే పని ప్రదేశంలో వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు. రోజు వేతనం 600, పని దినాలు సంవత్సరానికి200 రోజులు కల్పించాలన్నారు. డిమాండ్ల సాధన కోసం ఉపాధి కూలీల ఐక్యంగా పోరాడాలని అన్నారు. ఎంపీడీవో పుట్టారెడ్డి మాట్లాడుతూ కూలీల డిమాండ్స్‌పై అధికారులకు తెలియజేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బి.రామయ్య, సిహెచ్ వెంకటేశ్వర్లు, కే శంకర్, అల్లా భాక్షు పాల్గొన్నారు.

ఆర్టీఓ నంబర్ ప్లేట్‌లు మాత్రమే వాడాలి

సర్కిల్ ఇన్‌స్పెక్టర్ జె.రామకోటయ్య

విశాలాంధ్ర-కంభం : మోటార్ సైకిలు, ఆటోలు, కార్ల మీద ఆర్‌టీఓ ఇచ్చినటువంటి నంబర్ ప్లేట్ తప్ప మరి ఏ ఇతర నంబర్ ప్లేట్స్ వాడకూడదని సిఐ జె రామకోటయ్య అన్నారు. సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నంబర్ ప్లేట్స్ కనపడకుండా ఎలాంటి గుర్తులు గాని, చిహ్నాలు గాని, మేము పాలన తాలుకా అని. అలాగే మాదకద్రవ్యాలు సేవించి వాహనాలు నడుపడం. మోటార్ సైకిల్ పైన ఇద్దరకు మించి ప్రయాణించడం, ర్యాష్ డ్రైవింగ్ చేసి ప్రజలను భయ భ్రాంతులకు గురిచేసిన, చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. అలాగే మోటార్ సైకిల్ నడపే వారందరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, వ్యాపారస్తులు కస్త మర్లను తమ షాప్‌ల ముందు రోడ్ల మీద పార్కింగ్ చేయ కుండా, ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించే విదంగా ఉంచరాదని అన్నారు. అలాగే పేకాట, క్రికెట్ బెట్టింగ్, కోడిపందాలు ఆడినట్లు సమాచారం తెలిసిన. వారి పైన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజలు సైబర్ నేరాల గురించి అప్రమత్తంగా ఉండాలని ఫోన్ లలో వచ్చే లింకులు ఓపెన్ చేయకుండా మరియు ఓటీపిలు ఇతరులకు చెప్పకూడదు అన్నారు. తక్కువ డబ్బులు పెట్టి ఎక్కువగా సంపాదించాలని ఆశతో సైబర్ నేరస్తులు పంపించే లింక్‌లను ఓపెన్ చేయరాదు అని. అలాగే ఎవరైనా మీ వద్ద కు వచ్చి డబ్బులు కడితే ఉద్యోగాలు ఇప్పిస్తామని చెప్పినచో అట్టి వాటిని నమ్మవద్దని, అట్టి వారి గురించి పోలీస్ లకు తెలియజేయాలని వారు తెలిపారు.

మహారాజశ్రీ సీనియర్ సివిల్ జడ్జి దర్శి వారి కోర్టులో

I.P. No. 18/2023

నెలకుర్తి మాల్యాద్రి - పిటీషనరు

Vs

ఆరేటి వెంకటరావు - రెస్పాండెంట్స్

To,

R1) ఆరేటి వెంకటరావు, తండ్రి : చిన్న మసలయ్య, పొదిలిరోడ్, అమృతసాయి అపార్ట్‌మెంట్స్ ప్రక్కన, దరిశి మండలం, ప్రకాశం జిల్లా.

పై నంబరు గల పిటీషన్ మీ యొక్క హాజరు నిమిత్తం శ్రీ హానరబుల్ కోర్టు వారు తేది: 31-7-2024 ఉదయం 10.30 గం॥కి పై కోర్టువారి ఎదుట స్వయంగా గాని, న్యాయవాది ద్వారా గాని హాజరై తమకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలెనని, లేనియెడల సదరు పిటీషన్ శ్రీ కోర్టు వారిచే మీ పరోక్షముగా విచారించి తీర్మానించబడునని ఇందుమూలంగా తెలియపరచడమైనది.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

వాయిదా తేది : 31-07-2024

మానికొండ ఆదినారాయణ, అడ్వకేట్, ఎల్.పి.రోడ్, 4వ లైన్, దరిశి.

పండ్ల తోటల పెంపకానికి ప్రోత్సాహం

విశాలాంధ్ర-ముండ్లమూరు : పండ్ల తోటల పెంపకంపై రైతులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని, రైతులందరికీ ప్రభుత్వం నుంచి వచ్చే రాయితీలను వెంటనే వారి ఖాతాలో జమ చేయడం జరుగుతుందని దర్శి సిఎల్ఆర్‌సి కోర్స్ డైరెక్టర్ కే.హరికృష్ణ అన్నారు. స్థానిక ఉపాధి కార్యాలయంలో సోమవారం సిబ్బంది, రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2024 -2025 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఇప్పటివరకు 40 ఎకరాలు ఎంపిక చేయడం జరిగిందన్నారు. రైతులకు అవసరమైన నిమ్మ, జామ, బత్తాయి, సపోటా, అల్ల నేరేడు, మామిడి, మల్లె తోట, గులాబీ తోటలు పెంచేందుకు ప్రభుత్వం సంవత్సరానికి ఒక ఎకరాకు 35 వేలు లెక్కన మూడు సంవత్సరాలకి లక్ష రూపాయలు అందజేయడం జరుగుతుందన్నారు. అదేవిధంగా రైతులు బిందు సేద్యం ద్వారా డ్రిప్పులు ఏర్పాటు చేసుకొని తక్కువ నీటితో పండ్ల తోటలు పెంచుకోవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో మైక్రో ఇరిగేషన్ ఏరియాఆఫీసర్ అనపర్తి అమృత వర్షిని, హార్టికల్చర్ సూపర్వైజర్ శైలేష్ ఆంధ్రియ, టి ఏ లు టి బలరామయ్య, వి నాగార్జున, కే శ్రీనివాసులు, సి ఎ శ్రీనివాసరావు, రైతులు పాల్గొన్నారు.

నాణ్యమైన విద్యుత్ అందించాలి

విశాలాంధ్ర-ముండ్లమూరు : విద్యుత్ వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్తు సరఫరా చేయాలని విద్యుత్ ఏఈ ఎస్ వీరబ్రహ్మం సూచించారు. స్థానిక విద్యుత్ సబ్ స్టేషన్‌లో సోమవారం సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంట పొలాల్లో రైతులు ఏర్పాటు చేసుకున్న ట్రాన్స్ఫార్మర్లను దొంగలు దొంగిలిస్తున్నారని, గ్రామాల్లో ఎవరైనా కొత్త వ్యక్తులు సంచరిస్తున్నట్లయితే విద్యుత్ అధికారులకు గాని, పోలీసులకుగాని సమాచారం అందించాలన్నారు. అదేవిధంగా రైతులు ఒకరికొకరు సమన్వయంతో రాత్రిపూట పొలాలలో ఏదో ఒక సమయంలో కాపలాగా ఉండాలన్నారు. అవసరమైన చోట డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్ఫార్మర్లకు మరమ్మతుల్లో ఆలస్యం చేయకుండా పనులు చేయాలన్నారు. గృహాల మధ్య పొలాల్లో విద్యుత్ తీగలపై చెట్లు ఉంటే వెంటనే వాటిని తొలగించాలన్నారు. విద్యుత్ స్తంభాలు దెబ్బతిన్నట్లయితే వాటిని గుర్తించి అధికారులకు తెలియజేయాలన్నారు. వ్యవసాయ, గృహాల, పేరుకుపోయిన బకాయిలను వసూళ్లకు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సబ్ ఇంజనీర్ కే ఇమ్మానియేల్ బాబు, లైన్ మాన్ స్వామి నాయక్, శ్రీనివాసరావు, సుందర రావు, దేవదాసు, తదితరులు పాల్గొన్నారు.

కౌలు కార్డుతో రైతులకు మేలు

విశాలాంధ్ర-ముండ్లమూరు : కౌలు కార్డుతో రైతులకు ఎంతో మేలు జరుగుతుందని మండల వ్యవసాయ అధికారి మహమ్మద్ ఫారుక్ తెలిపారు. మండలంలోని పూరిమిట్ల రైతు భరోసా కేంద్రంలో సోమవారం కౌలు కార్డులపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

ఆయన మాట్లాడుతూ గ్రామ స్థాయిలో భూ యజమానుల నుంచి సాగు చేస్తున్న కౌలు భూములు సాగుపై మాత్రమే కౌలు రైతులకు హక్కు ఉంటుందన్నారు. భూ యజమానులు 11 నెలలకు మాత్రమే కౌలు రైతులకు సాగు ధ్రువీకరణ పత్రం ఇవ్వాలన్నారు. ఈ గ్రామ సభలో కౌలు కార్డుల కొరకు 8 మంది రైతులు దరఖాస్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో డి నాసర్ మస్తాన్, పంచాయతీ కార్యదర్శి బ్రహ్మం, వీ ఏ అనిల్ కుమార్, ఎంపీఈవో అబ్దుల్ రజాక్, రైతులు పాల్గొన్నారు.

దివీస్ ప్రాంగణ నియామకాలకు విశేష స్పందన

విశాలాంధ్ర-మార్కాపురం టౌన్ : స్థానిక శ్రీసాధన డిగ్రీ కళాశాలలో సోమవారం జరిగిన దివీస్ ల్యాబొరేటరీస్ లిమిటెడ్ ప్రాంగణ నియామకాలకు విశేష స్పందన లభించిందని 84 మంది అశావహులు రెండు తెలుగు రాష్ట్రాల నుండి ఉదయం 10గంటలకే శ్రీసాధన డిగ్రీ కళాశాల ప్రాంగణానికి చేరుకున్నారని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కప్పగంతుల మధుసూదన్ అన్నారు. హైదరాబాద్, శ్రీకాకుళం, అనంతపురం, నెల్లూరు, విజయవాడ, తిరుపతి, గుంటూరు, వినుకొండ, గిద్దలూరు, నంద్యాల, బేస్తవారిపేట, కంభం, ఒంగోలు, దోర్నాల నుండి ఈ నియామక ప్రక్రియకు హాజరు కావడం గొప్ప విషయమని బి. ఫార్మసీ, ఎం.ఎస్.సి, బి.యస్.సి. బి.టెక్, ఐటిఐ మరియు పదవ తరగతి పూర్తి చేసిన వారు ఈ జాబ్ డ్రైవ్లో పాల్గొనడం ఎంతో సంతోషించదగిన విషయమని ప్రిన్సిపల్ డా. కె మధుసూదన్ అన్నారు. కళాశాల ప్రాంగణ నియామకాల విభాగం ఆధ్వర్యంలో రసాయన శాస్త్ర విభాగం పర్యవేక్షణలో నిర్వహించిన ఈ

ఉద్యోగ నియామక ప్రక్రియకు భారీ స్పందన లభించడం పట్ల ప్రాంగణ నియామకాల విభాగం సమన్వయకర్త కె.పవనకుమార్ మాట్లాడుతూ జాబ్ డ్రైవ్ విజయ వంతం కావడంలో ప్రత్యేక పాత్ర పోషించిన రసాయనశాస్త్ర విభాగాధిపతి పి.శ్రీధర్, ఉపన్యాసకులు కె.సాయిలకు, వ్యక్తిగత సోషల్ మీడియా ద్వారా విస్తృత ప్రచారం చేసిన అధ్యాపక అధ్యాపకేతర మిత్రులకు, శ్రీసాధన డిగ్రీ కళాశాల విద్యార్థులకు ప్రత్యేకమైన ధన్యవాదములు తెలిపారు. దివీస్ సంస్థ హెచ్.ఆర్. కె. రామకృష్ణ మాట్లాడుతూ పదవ తరగతి, ఐటిఐ అర్హత కలిగిన వారికి ప్రాంగణంలోనే నియామక పత్రాలు అందజేశామని మిగిలిన వారికి దివీస్ సంస్థ నుండి 40 రోజులలో నియామక ఉత్తర్వులు నేరుగా మెయిల్ ద్వారా గానీ లేక పోస్ట్ ద్వారా అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఎంపికైన వారిని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కప్పగంతుల మధుసూదన్తో పాటు సెక్రెటరీ, కరెస్పాండెంట్ డి. రాజగోపాల్ రెడ్డి, ఎం.వి. కృష్ణారెడ్డి, వి.ఆర్.కె ప్రసాద్, వెన్నా కృష్ణారెడ్డి, జి.యల్ రమేష్బాబు, వైస్ ప్రిన్సిపల్ పి. శ్రీధర్ కుమార్, క్యాంపస్, రిక్రూట్మెంట్ ట్రైనింగ్ విభాగం సమన్వయకర్త కె. పవన్ కుమార్, పరిశోధన విభాగం సమన్వయకర్త డాక్టర్ యమ్. శేషుకుమార్, రసాయనిక శాస్త్ర విభాగాధిపతి పి.శ్రీధర్, ఉపన్యాసకులు కె. సాయి కుమార్, అకడమిక్ ఇన్చార్జ్ డాఎం పి.ఆర్.కె ప్రసాద్, బి.సి.డి.ఇ సమన్వయకర్త యం.వి రాఘవేంద్ర అభినందించారు.

ఉపాధి హామీ కూలి బకాయిలను చెల్లించాలి

వ్యవసాయ కార్మిక సంఘం వినతి

విశాలాంధ్ర-టంగుటూరు : ఉపాధి హామీ కూలీల వేతన బకాయిలు విడుదల చేసి ఉపాధి హామీ పనులు పునరుద్ధరించి కేంద్ర బడ్జెట్‌లో నిధులు పెంచాలని వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు ఏపీఓ సుభాషిణి ఎంపీడీవో కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ గోపాలకృష్ణకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధి హామీ కూలీలు పనిచేసిన 15 రోజులలో వేతనాలు చెల్లించాలని ఉపాధి హామీ చట్టంలో ఉన్నదని కానీ గత రెండు నెలలుగా వేతనాలు చెల్లించలేదని అన్నారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం ఆలస్యానికి వడ్డీతో సహా చెల్లించి కోర్టు తీర్పును అమలు చేయాలని డిమాండ్ చేశారు. 45 రోజులుగా జిల్లాలో ఉపాధి హామీ పనులు నిలిచిపోయాయని వెంటనే ఉపాధి హామీ పనులు పునరుద్ధరించాలని లేనియెడల చట్ట ప్రకారం నిరుద్యోగ భృతి ఇవ్వాలని కోరారు. వ్యవసాయ పనులు లేని సమయంలో గ్రామీణ నిరుపేదలకు ఉపాధి హామీ ఆసరాగా ఉందని ఈ పనులు కూడా లేకపోతే వలసలు పెరిగిపోతాయని అందువలన ఉపాధి హామీ పనులను ప్రారంభించాలని డిమాండ్ చేశారు. 30 రోజులు పని చేసిన ప్రతి కుటుంబానికి పనిముట్లు ఇవ్వాలని ప్రతి కుటుంబానికి రెండు వందల రోజులు పని దినాలు కల్పించి రోజుకి 600 రూపాయల వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బి మోజెస్ టి రాము మీరాస డి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

రాయితీ పథకాలు ఉపయోగించుకోవాలి

విశాలాంధ్ర-సింగరాయకొండ : ప్రభుత్వం పశుపోషకులకు అందించు రాయితీ పథకాలు సద్వినియోగం చేసుకోవాలని స్థానిక పశువైద్యులు డా.యన్ హజరత్ తెలిపారు. ప్రభుత్వం రాయితీపై అందించిన జొన్న విత్తనాలను సోమవారం పశు వైద్యశాలలో రైతులకు అందించారు. పాడి పశువులకు పచ్చి మేతను తగినంత అందించడం వలన దాణా ఖర్చులు తగ్గి, పాల దిగుబడి పెరిగి, పాడి రైతులకు ఆదాయం పెరుగుతుందని తెలిపారు. జొన్న విత్తనాలను 75శాతం రాయితీపై 5 కిలోల బ్యాగును రూ" 89.38 పై అందిస్తున్నట్లు వివరించారు. మొదటి విడతగా మండలానికి వచ్చిన 2 మెట్రిక్ టన్నుల జొన్న విత్తనాలను రైతులు అందించినట్లు తెలిపారు.

దళిత, గిరిజనుల పంటలను ధ్వంసం చేసిన వారిని అరెస్టు చేయాలి

దళిత నేత నీలం నాగేంద్ర డిమాండ్

విశాలాంధ్ర-ఒంగోలు : తాళ్లూరు మండలం చింతలపాలెంలో దళిత, గిరిజనులు సాగు చేసుకుంటున్న భూముల్లో పంట ధ్వంసం చేసిన, ఎడ్ల మల్లయ్య వైసీపీ ముఠాను అరెస్టు చేయాలని దళిత హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు నీలం నాగేంద్రరావు డిమాండ్ చేశారు. సోమవారం కలెక్టరేట్ ముందు చింతలపాలెం బాధిత దళిత గిరిజనుల నిరసన కార్యక్రమంలో నాగేంద్ర పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాగేంద్ర మాట్లాడుతూ పెద్దల కాలం నుంచి చింతలపాలెం కు చెందిన మాల మాదిగ ఎరుకల కులస్తులు ఉమ్మడి గడ్డ, పోరంబోకు భూముల్లో పంటలు పండించుకుంటున్నారన్నారు. దళిత గిరిజనులు శ్రమని, డబ్బుని వెచ్చించి చేలల్లో రాయి రప్ప ఏరి, భూముల్ని సాగుకు అనుకూలం చేయడంతో, ఆ భూములపై గ్రామంలోని కమ్మ, రెడ్డి రైతుల కన్ను పడిందన్నారు. 2021లో దళిత గిరిజనులపై దాడి చేసిన కమ్మ కులస్తులను ఎస్సీ ఎస్టీ కేసులో అరెస్టు చేయించానన్నారు. క్రైమ్ నెంబర్ 155/21 కేసులో అరెస్టులు జరిగాక,

కొందరు రైతులు ఈ భూములకు దూరంగా ఉన్నారన్నారు. అయితే వైసీపీ నాయకుడు ఎడ్ల మల్లయ్య వెలుగు వారి పాలెం వీఆర్ఓ రమణారెడ్డి అండతో, ఉమ్మడి గడ్డ భూముల్ని సొంతం చేసుకోవాలనే దురుద్దేశంతో ఈనెల 14న, చేలోకి అక్రమంగా ప్రవేశించి సజ్జపంటను దౌర్జన్యంగా ధ్వంసం చేశాడన్నారు. 20 మంది ఎస్సీ ఎస్టీ రైతులు 16 ఎకరాల్లో సాగుచేసిన సజ్జ పైరు ధ్వంసం కావడంతో, దళిత గిరిజనులకు 3 లక్షల రూపాయల నష్టం వాటిల్లిందన్నారు. పంటను ధ్వంసం చేసిన ట్రాక్టర్లు అడ్డుగా నిలిచిన దళిత గిరిజనులపైకి ట్రాక్టర్ దూకించారని, భూమిలోకి వస్తే చంపేస్తామని బెదిరించారని నాగేంద్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. చింతలపాలెంలో అగ్రకుల రైతులకు భూములు ఉన్నప్పటికీ, దళిత గిరిజనులు బాగు చేసిన భూమిలో 6 ఎకరాలు ఆక్రమించారని, మరో 20 ఎకరాలు ఆక్రమించేందుకు ఎడ్ల మల్లయ్య, వీఆర్వో రమణారెడ్డి కుట్ర చేశారన్నారు. ఎడ్లమల్లయ్య ముఠాను అరెస్టు చేయాలని, వీఆర్వో రమణారెడ్డిని సస్పెండ్ చేయాలని నాగేంద్ర డిమాండ్ చేశారు. బాధితులు సోమవారం జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారని, ఒంగోలు ఆర్డీవోను కలెక్టర్ విచారణ అధికారిగా నియమించారన్నారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు ప్రకాశం జిల్లా అధ్యక్షులు దారా అంజయ్య, దళిత నాయకులు కాకుమాను రవి, ముక్కెన వర కుమార్, కన్నా పాల్గొన్నారు.

బోధన అభ్యసన పద్ధతులతో విద్యాభివృద్ధి

విశాలాంధ్ర-పర్చూరు: విద్యార్థులకు అభ్యసన పద్ధతుల ద్వారా బోధన జరిగినట్లయితే పాఠ్యాంశాలపై అవగాహన సరళంగా ఉంటుందని బాపట్ల జిల్లా ప్రత్యుమ్నాయ అభ్యసన వ్యవస్థ(ఏఎల్ఎస్) సమన్వయకర్త వి.సత్యసాగర్ సోదాహరణలతో విశదీకరించారు. మండలంలోని నాగులపాలెంలోగల డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో సోమవారం జాతీయ విద్యా విధానం 4వ వార్షికోత్స వాన్ని పురస్కరించుకొని శిక్షా సప్తాహ్ కార్యక్రమం జిల్లా సమగ్ర శిక్షా ఆధ్వ ర్యంలో జరిగింది. విద్యార్థులకు అందుబాటులో ఉన్న వనరులను ఉపయో గించి తయారు చేసిన బోధన సామాగ్రి ప్రదర్శనను ఆయన తిలకించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తరగతిలో వెనుకబడిన విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని, నూతన విద్యా విధానం ద్వారా పరివర్తనాత్మక సంస్కరణల ద్వారా విద్యాభివృద్ధి నిబద్ధతను తెలియచేయ టానికి అందరు భాగస్వామ్యం కావాలని కోరారు. ఈనెల 22 నుండి 29 వరకు కార్యక్ర మాలు నిర్వహించాలని కోరారు. 22న టీఎల్ఎం తయారు, 23న నైపు ణ్యాల అభివృద్ధి, 24న క్రీడలు, 25న సాంస్కృతిక కార్యక్రమాలు, 26న విద్యలో సాంకేతికత, 27న పర్యావరణ పరిరక్షణ, 29న విద్యార్థులతో సహపంక్తి భోజనం చేయటం వంటి కార్యక్రమాలను నిర్వహించాలని ఆయ న తెలిపారు. కార్యక్రమంలో ఎంఈఓ-2 పి.వెంకటరామయ్య, ప్రిన్సిపాల్ విశ్వరాణి, సీఆర్పీలు ఉపాసి సాయికుమార్, ఉమామహేశ్వరరావు, ఉపాధ్యాయులు ఉన్నారు.

ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలి

విశాలాంధ్ర - రేపల్లె : హెల్మెట్ ధరించండి వాహనాలు నడపండి అంటూ రేపల్లె మండల న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో స్థానిక రైల్వే స్టేషన్ దగ్గర ఆటో డ్రైవర్లకు,ప్రయాణికులకుసోమవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. హెల్మెట్ ధరించడం వలన కలిగే ప్రయోజనాలు ,అనర్థాలు గురించి రేపల్లె మండల పారా లీగల్ వాలంటీర్లు రాచా బత్తుని శ్రీనివాసరావు,సిహెచ్ నాగమల్లేశ్వరరావు,సయ్యద్ తాహిర్ అహ్మద్, న్యాయ విజ్ఞాన కార్యక్రమం వాహనదారులకు సూచనలు సలహాలను అందజేశారు. ద్విచక్ర వాహనాలు నడిపే వ్యక్తులు లైసెన్స్ తప్పనిసరిగా ఉండాలన్నారు. అదేవిధంగా హెల్మెట్ ధరించి సురక్షితంగా గమ్యస్థానాలు చేరుకోవాలని పారా లీగల్ వాలంటీర్లు వివరించారు ఈ కార్యక్రమంలో పారా లీగల్ వాలంటీర్లతో పాటు ఆటో వర్కర్స్ యూనియన్ డ్రైవర్లు పోతురాజు, సత్యనారాయణ,శ్రీనివాసరావు,గోపి కృష్ణ వాహనదారులు పాల్గొన్నారు.

ఊద నిర్మూలనకు జాగ్రత్తలు తీసుకోవాలి

విశాలాంధ్ర - చెరుకుపల్లి : నారుమడిలో ఊద నిర్మూలనకు రైతులు తగు జాగ్రత్తలు తీసుకో వాలని మండల వ్యవసాయ అధికారి టి.బాలాజీ గంగాధర్ అన్నారు.సోమవారం ఆయన రాంభట్లవారిపాలెం గ్రామంలో పలు నారుమడులను పరిశీలించి రైతులకు పలు సూచనలు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నారు పోసిన తర్వాత ఊద నిర్మూలనకు ఎకరాకు బ్యూటాక్లోర్ లేదా బిందియా కోర్సు లీటర్లు 200 లీటర్ల నీటిలో కలిపి విత్తిన రోజు మడిలో నీటిని తీసివేసి పిచికారి చేయాలి,లేదా సైహెల్ షాప్ బ్యాటిల్ 10శాతం 400 మిల్లీమీటర్లు 25 లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేయాలని సూచించారు. వ్యవసాయ శాఖ వారి సలహాలు సూచనలు పాటించాలని తెలిపారు. వ్యవసాయ విస్తరణా ధికారి దాసరి మాధవి,గ్రామ వ్యవసాయ సహాయకులు,రైతులు పాల్గొన్నారు.

దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

ఆర్డీవో హేలా షారోన్

విశాలాంధ్ర - రేపల్లె : సోమవారం ఆర్డీవో కార్యాలయంలో జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదికకు మొత్తం ఐదు అర్జీలు వచ్చాయని రేపల్లె రెవెన్యూ డివిజనల్ అధికారి హేలా షారోన్ తెలిపారు.రేపల్లె మండలం కైతేపల్లి గ్రామంలో మేరుగా ప్రసాద్ అనువారు నీటి కనెక్షన్ కోసం అర్జీని దాఖలు చేయుట జరిగింది.నగరంమండలం మంత్రిపాలెం గ్రామం నుండి దోమ యాకోబు అను వారు వారి ఇంటి పరిసర ప్రాంతాల్లో గొర్రెలు, మేకలు,పెంపకం వలన వాటి వ్యర్థాల వలన వచ్చు అనారోగ్య సమస్యల గురించి అర్జీని దాఖలు చేసినట్లు ఆర్డీవో తెలిపారు. రేపల్లె మండలం నల్లూరు నార్త్ గ్రామం నుంచి సజ్జా జయమ్మ అనువారు వారి ఇంటి స్థలం కబ్జాకు గురైందని దాని సమస్యను పరిష్కరించవలసిందిగా కోరుతూ రేపల్లె మండలంలో తుమ్మల,పోటు మెరక, మోళ్లగుంట గ్రామ ప్రజలు పీడబ్ల్యూ కాల ద్వారా వచ్చు నీరు సముద్రంలోకి వెళ్లకుండా ఆపుతు న్నారని సదర సమస్యను పరిష్కరించవలసిందిగా కోరుతూ, రేపల్లె మండలం పోటుమెరక గ్రామంలో కొనరాజు త్రిమూర్తి రాజు,ముదునూరి నరసింహ రావు అనువారు వంద ఎకరాలకు పైగా చెరువు లు సాగు చేయడంతో పంట పొలాలు దెబ్బతింటు న్నాయని,సదర సమస్యను పరిష్కరించాలని కోరు తూ అర్జీలు వచ్చాయని రేపల్లె ఆర్డీవో తెలిపా రు.ప్రజా సమస్యల పరిష్కార వేదికకు వచ్చిన అర్జీలను సంబంధిత అధికారులు వెంటనే సమస్య లను పరిష్కరించాలని ఆర్డీవో అధికారులకు ఆదేశా లు జారీ చేశారు.ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ఆయా ప్రభుత్వ శాఖల అధికారులు ,ఆర్డీవో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

బాలవికాస్ కేంద్రం ప్రారంభం

-విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికి తీసేందుకే బాలవికాస్ కేంద్రాలు

- జిల్లా బాలవికాస్ సంయోజక్ యల్లాప్రగడ సీతాపతి

విశాలాంధ్ర - రేపల్లె : టిటిడి శ్రీవాణి ట్రస్ట్ నిధులతో సమరసత సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్మాణం జరిగిన దేవాలయాల పరిధిలో బాలవికాస్ కేంద్రాలు ప్రారంభించటం జరిగిందని ఎల్లాప్రగడ సీతాపతి అన్నారు.సోమవారం రేపల్లె ఒకటో వార్డు సీతారామ మందిరంలో బాలవికాస్ కేంద్రాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా బాలవికాస్ సంయోజక్ యల్లాప్రగడ సీతాపతి మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులకు విద్యతో పాటు మన సంస్కృతి,సాంప్రదాయాలు తెలియజెప్పడం, శ్లోకా లు, పద్యాలు,పాటలు,నేర్పటం కోసం కృషి చేయా లని తెలియజేశారు. ఈకార్యక్రమంలో మండల కన్వీనర్ పేరం కోటేశ్వరరావు,కమిటీ సభ్యులు నంబూరు వేణు,వెంకటేశ్వరరావు,రమాదేవి,ధర్మ ప్రచారకులు జంజనం హేమశంకరరావు,చింతల మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

బహిర్భూమికి వెళ్లిన యువకుడి మృతి

విశాలాంధ్ర - రేపల్లె : బహిర్భూమికి వెళ్లిన వ్యక్తి కాలుజారి పరవళ్లు తొక్కుతున్న నీటి కాలువలోపడి చనిపోయిన సంఘటన సోమ వారం మండలంలో చోటుచేసుకుంది. గ్రామ వీఆర్ఓ ఇచ్చిన సమాచారం మేరకు రేపల్లె రూరల్ మండలం బొబ్బర్లంక గ్రామానికి చెందిన రెబ్బ బసంత్ కుమార్ (26) ఆదివారం రాత్రి బహిర్భూమికి వెళ్లి కాలుజారి పక్కనే ఉన్న కాలువలో పడి మృతి చెందినట్లు ఆయన తెలిపారు.వెంటనే గాలింపు చర్యలు చేపట్టంతో మృతదేహం లభ్యమయిందని రేపల్లె పోలీస్ స్టేషన్ ఎస్సై హరిబాబు తెలిపారు.మృతదేహాన్ని రేపల్లె ప్రభుత్వ వైద్యశాలలో పోస్టుమార్టం నిమిత్తం తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

వ్యాధిగ్రస్తుడికి ఆర్థిక సాయం

విశాలాంధ్ర - మార్టూరు : అనారోగ్యంతో గుండెకు శస్త్ర చికిత్స చేయించుకుని కు టుంబం గడవడం ఇబ్బందిగా ఉన్న హెల్పింగ్ హాండ్స్ స్వచ్ఛంద సంస్థ వారు బాధితునికి రూ. 5000లు ఆర్థిక సాయం అందించినట్లు సంస్థ అధ్యక్షులు పఠాన్ ఖాదరవల్లి తెలిపారు. ఇటీవల కొంతమంది సభ్యులని కలుపుకొని హెల్పింగ్ హాండ్స్ సంస్థను ఏర్పాటు చేసి దారిద్రరేఖకు దిగువనున్న నిరుపేదలకు చేయూత అందించటం జరుగుతుందన్నారు. అందులో భాగంగా సోమవారం స్థానిక గొట్టిపాటి నగర్‌లో నివసించు షేక్ వలి అలి యాస్ (చుట్ట మేస్త్రి) గుండెకు సంబంధించిన వ్యాధి వలన ఆపరేషన్ చేసి నాలుగు వాల్స్ వేసి ఉన్నారు. దీంతో కుటుంబ పోషణ ఇబ్బందులు ఉండటంతో కమిటీ మార్టూరు హెల్పింగ్ హాండ్స్ వారు స్పందించి వారికి 25 కిలోల బియ్యం నెల వారి ఖర్చుల నిమిత్తం రూ. 5000లు ఆర్థిక సాయం అందచేశారు. ఈ కార్యక్రమంలో గుర్రం శ్రీనివాసరావు,పఠాన్ సలీం,చికెన్ రహిమ,షేక్ హబీబ,పఠాన్ ఖాసీం నెంబరు,షైక్ కాలేషా టిడిపి,పఠాన్ షబ్బీర్, ఎస్.కె రషీద్, కే.హరిబాబు రిటైర్ ఎస్సై,ముల్లా సుభాని పాల్గొన్నారు.

అక్రమ ఇసుక రవాణాను అరికట్టాలి

తహశీల్దార్ పుల్లారావు

విశాలాంధ్ర- కొల్లూరు : కృష్ణా నదిలో ఇసుక అక్రమ రవాణా జరగకుండా ప్రభుత్వ యంత్రాంగం అప్రమత్తంగా వ్యవహరించాలని కొల్లూరు తహశీల్దార్ పుల్లారావు అన్నారు. సోమవారం మండలపరిధిలోని గాజుల్లంక కృష్ణా నది వద్ద ఇసుక అక్రమ రవాణా జరగకుండా చేపట్టాల్సిన చర్యలపై సిబ్బందికి పలు సూచనలు అందజేశారు. ప్రభుత్వం ఉచిత ఇసుక పథకాన్ని అందుబాటులోకి తీసు కురావడంతో నదిలో ఎక్కడ పడితే అక్కడ ఇసుక తవ్వకాలు చేపట్టడానికి అనుమతులు లేవ న్నారు. ప్రభుత్వం నిర్దేశించిన స్టాక్ యార్డుల నుంచే ఇసుక రవాణా చేయాలని అన్నారు. సిబ్బంది ట్రాక్టర్లను నదిలోకి దిగకుండా నిలువరించాలని, సిబ్బందిని లెక్కచేయకుండా ఎవరైనా ట్రాక్టర్లను నదిలోకి దింపి ఇసుక అక్రమంగా తర లించిన పక్షంలో వారిపై ఫిర్యాదు చేయాలని ఆదేశించారు. కార్యక్ర మంలో సెచ్ ఎస్ఐ గంగాధర్, ఆర్ఐ త్రివేణి ఉన్నారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం

విశాలాంధ్ర - కర్లపాలెం : మండలంలోని నల్లమోతువారిపాలెం గ్రామంలో బడుగు వెంకటే శ్వర్లు మృతి చెందగా గ్రామ సర్పంచ్, వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు మాడా సుబ్రహ్మణ్యం భౌతిక కాయాన్ని సందర్శించి కుటుంబ సభ్యులకి సంతాపం తెలిపారు.మృతుని కుటుంబానికి మట్టి ఖర్చులకు నిమిత్తం ఆర్థిక సాయం అందించారు.సుబ్రహ్మణ్యం తన తండ్రి పేరిట ఏర్పాటు చేసిన మాడా వెంకట సుబ్బారావు మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా చేస్తున్న సేవా కార్యక్రమాల్లో భాగంగా సాయం అందిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పెదగొల్లపాలెం సర్పంచ్ యాల్లవుల నాని, డి.వి. అప్పారావు,చల్లా రామయ్య,తాజుద్దీన్, సూరగాని వెంకటేశ్వర్లు,కిరణ్, రాంబాబు, వీర్లంకయ్య, శివయ్య,బడుగు భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

జీవో నెం 107, 108లను తక్షణమే రద్దు చేయాలి

◈ జీవోతో నష్టపోతున్న ఎస్సీ,ఎస్టీ,బీసీ మైనారిటీ మెరిట్ విద్యార్థులు

◈ పేద మెరిట్ విద్యార్థులకు న్యాయం చేయాలి

◈ సెల్ఫ్ ఫైనాన్స్,ఎన్ఆర్ఐ కోటాల కింద లక్షలాది రూపాయలకు మెడికల్ సీట్లు విక్రయం

◈ కలెక్టర్‌కు ఇండియా కూటమి నేతలు వినతి

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : గతంలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఆమోదించి అమలు చేసిన జీవో నెంబర్ 107, 108 రద్దు చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి తన్నీరు సింగరకొండ, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జెబి శ్రీధర్,సమాజ వాది పార్టీ జిల్లా అధ్యక్షులు మేధా శ్రీనివాసరావు, ఇండియా కూటమి నేతలతో కలిసి జిల్లా కలెక్టరేట్ వెంకట మురళికి జిల్లా కలెక్టరేట్‌లో జరిగిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిఎం చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని ప్రభుత్వం తక్షణమే రద్దు చేసే విధంగా ప్రభుత్వానికి నివేదించాలని కలెక్టర్‌ని కోరారు. ప్రభుత్వ మెడికల్ కాలేజీలు నడప బడుటకు కావలసిన ఫండింగ్‌లో 60 శాతం కేంద్ర ప్రభుత్వం 40 శాతం రాష్ట్ర ప్రభుత్వం భరిస్తున్నాయన్నారు.ప్రజల పన్నుల ద్వారా వచ్చిన ఆదాయంతో నడపబడుతున్న ప్రభుత్వ మెడికల్ కాలేజీలలో పైన పేర్కొన్న జీవోల ద్వారా ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లో 50 శాతం సీట్లు సెల్ఫ్ ఫైనాన్స్,ఎన్.ఆర్.ఐ కోటాల కింద లక్షలాది రూపాయలకు విక్రయించుట ద్వారా ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీ అగ్రవర్ణాల ప్రజల మెరిట్ విద్యార్థులు నష్టపోతున్నారన్నారు. వెంటనే ఆ జీవోలను రద్దుచేసి పేద మెరిట్ విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జెబి శ్రీధర్ మాట్లాడుతూ నాడు నారా లోకేష్ యువగళం యాత్రలో మాట్లాడుతూ ఈ జీవో 107, 108లను తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రద్దుచేసి పేద మెరిట్ విద్యార్థులకు న్యాయం చేస్తామని చెప్పిన విషయాన్ని గుర్తు చేశారు .సమాజ్‌వాది పార్టీ జిల్లా అధ్యక్షులు మేధా శ్రీనివాసరావు మాట్లాడుతూ సెల్ఫ్, ఎన్నారై కోటా లలో రూ.12 నుంచి 20 లక్షలకు పైగా సీట్లు అమ్ముకోవటం వలన పేద విద్యార్థులు చాలా నష్ట పోతున్నార న్నారు. ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఆట్ల బాలాజీ రెడ్డి మాట్లాడుతూ వైద్య విద్యను డబ్బుతో ముడి పెట్టడం వలన సమాజానికి ఎంతో నష్టమని జీవోలు తక్షణమే రద్దుచేసి ఆర్థికంగా పేదవారైనా మట్టిలో మాణిక్యాలకు అవకాశాలు కల్పించి వారు మెరుగైన వైద్య సౌకర్యాలు అందించుట ద్వారా సమాజ అభివృద్ధికి తోడ్పడాలని డిమాండ్ చేశారు.సీపీఎం పట్టణ కార్యదర్శి శరత్ మాట్లాడుతూ ఆర్థికంగా వెనుకబడిన మేధావుల అయన విద్యార్థులకు ఈ జీవోలు అభివృద్ధి ప్రతి బంధకాలుగా మారాయన్నారు.భీమ్ ఆర్మీ పార్టీ జిల్లా అధ్యక్షులు చేయ వినయ్ కుమార్ మాట్లాడుతూ 107,108 జీవోలు ధనవంతులుకు మాత్రమే ఉపయోగపడుతూ పేద మెరిట్ విద్యార్థులకు మెడికల్ విద్య అందని ద్రాక్షగా మారి పోయిందని తాము ఇండియా కూటమి జై భీమ్ భారత్ పార్టీలు ఈ జీవోలు రద్దు అయ్యే వరకు పోరాటం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ధోనెపూడి రవి,విసికె పార్టీ బాపట్ల జిల్లా అధ్యక్షులు రేగుల గడ్డ చంద్రశేఖర్, జై భీమ్ భారత్ బాపట్ల పార్టీ జిల్లా అధ్యక్షులు పరె కోటయ్య, సమాజ్‌వాది పార్టీ నాయకులు మోర్ల చిన వెంకటేశ్వరరావు,కాంద్రు శరత్ కుమార్, కొమ్మన బోయిన ఫణీంద్ర తదితరులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధుల నుంచి ప్రజలను కాపాడాలి

■ చిరు ఉద్యోగుల తొలగింపును ఆపాలి

■ నీటి పారుదల ప్రాజెక్టులను వెంటనే నిర్మించాలి

■ సీపీఎం జిల్లా ప్లీనరీ సమావేశం తీర్మానం

విశాలాంధ్ర-ఒంగోలు : వర్షాకాలం ప్రారంభమైన నేపథ్యంలో సీజనల్ వ్యాధుల నుంచి ప్రజలను కాపాడాలని సిపిఎం జిల్లా ప్లీనరీ సమావేశం కోరింది. ఆపార్టీ జిల్లా ప్లీనరీ సమావేశం ఆదివారం సుందరయ్యభవన్లో జరిగింది. సమావేశానికి ఆపార్టీ రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు హాజరయ్యారు. జిల్లాలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలమీద చర్చించారు. ప్రజా సమస్యలమీద పలు తీర్మానాలు చేశారు. తీర్మానాలను సోమవారం ఆ పార్టీ జిల్లా కార్యదర్శి సయ్యద్ హనీఫ్ పత్రికలకు విడుదల చేశారు. వర్షాకాలం ప్రారంభమైనందున ప్రజలను సీజనల్ వ్యాధులు చుట్టుముట్టాయని తెలిపారు. మలేరియా, డయేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా, మెదడువాపు, బోధకాలు వచ్చే ప్రమాదం ఉందన్నారు. వాతావరణ మార్పుల వల్ల వైరల్ ఫీవర్, టి.బి, న్యూమోనియా, శ్వాసకోశవ్యాధులు రావడానికి అవకాశం ఉందన్నారు. ఈ వ్యాధులు రాకుండా తక్షణమే ప్రజలను కాపాడాలని కోరారు. చీమకుర్తిలో మలేరియా కేసులు ఎక్కువగా నమోదు అవుతున్నాయని, యర్రగొండపాలెం, మార్కాపురంలలో కూడా కేసులు వస్తున్నాయని తెలిపారు. వ్యాధుల నివారణ కోసం గ్రామ పంచాయతీలకు నిధులు కేటాయించాలని కోరారు. ఓవర్ హెడ్ ట్యాంకులను శుభ్రం చేసి ప్రతిరోజు బ్లీచింగ్ వేయాలని చెప్పారు. పట్టణ ప్రాంతాలలో నీటి నిల్వ కేంద్రాలపై దృష్టిపెట్టి, శుభ్రం చేయించాలన్నారు. ప్రజలు ఎక్కువగా నివాసం ఉండే చోట క్లినిక్ లు ఏర్పాటు చేసి, అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. ప్రజలకు అవసరమైన మందులు సరఫరా చేయాలని కోరారు. రాష్ట్రంలో నూతన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత చిరుద్యోగులు, స్కీం వర్కర్లమీద దాడులు ప్రారంభమయ్యాయని పేర్కొన్నారు. ఫీల్డ్ అసిస్టెంట్స్, వివిఏలు, మధ్యాహ్నభోజన కార్మికులు, మున్సిపల్, స్వచ్ఛ భారత్ కార్మికులు, రేషన్ డీలర్లు, అంగన్వాడీలలో అనేక మందిని తొలగించి, వారి స్థానంలో కొత్తవారిని నియమించుకునే ప్రయత్నాలు జరుగుతున్నాయని తెలిపారు. ఫీల్డ్ అసిస్టెంట్లలో 800మంది ఉంటే వారిలో 600మందిని తొలగించి కొత్తవారిని పెట్టుకున్నారని తెలిపారు. వివిఏలు 1000మంది ఉంటే 200మందిని తొలగించారని, అన్నీ మండలాలలో తొలగిపోవాలని ఒత్తిడి చేస్తున్నారని తెలిపారు. జిల్లాలో నీటి పారుదల ప్రాజెక్టులు పూర్తి కానుందన ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. పశ్చిమ ప్రకాశంలో వెలుగొండ ప్రాజెక్టు అత్యంత ప్రధానమైనదని తెలిపారు. ఆప్రాంత ప్రజలకు తాగునీరు, 4లక్షల ఎకరాలకు సాగునీరు అందించే ప్రాజెక్టు 20 సంవత్సరాలు గడిచినా పూర్తి కాకపోవడం శోచనీయమన్నారు. ప్రాజెక్టు పూర్తి కాకపోవడం ఆలస్యమైనందున నిర్వాసితుల సంఖ్యకూడా పెరిగిందని వివరించారు. ఉపాధికి బడ్జెట్లో నిధులు కేటాయించాలని కోరారు.

జిల్లా వ్యాప్తంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలమీద ప్లీనరీ సమావేశంలో విస్తృతంగా చర్చించామని హనీఫ్ తెలిపారు. ఆయా సమస్యల మీద ప్రజలను సమీకరించి రానున్న రోజుల్లో పోరాటాలు చేస్తామని పేర్కొన్నారు. సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జివి కొండారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

రైతుల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట

- సాగు నీటిని విడుదల చేసిన సుబ్బయ్య

విశాలాంధ్ర - నిజాంపట్నం : రైతుల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని నిజాంపట్నం జడ్పీటీసీ నర్రా సుబ్బయ్య అన్నారు.నిజాంపట్నం లాకుల వద్ద సోమవారం ఆయన పూజలు నిర్వహించి గూడ్ వాటర్ ఛానల్ కాలువకు సాగు నీరును విడుదల చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ ప్రారంభమైన నేపథ్యంలో రైతులు వ్యవసాయ పనులు ప్రారంభించుకునేందుకు వీలుగా సాగు నీరును విడుదల చేయడం జరిగిందన్నారు.తీర ప్రాంతంలోని చివరి వ్యవసాయ భూముల వరకు రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సాగు నీరు అందుతుందని చెప్పారు.ఇరిగేషన్ అధికారులు ఎప్పటికప్పుడు కాలువలను పర్యవేక్షిస్తూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలకుండా సాగునీరు అందించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో నరసింహామూర్తి,కొనికి వెంకట్రావు, పోల్రాజు,గంగరాజు,మణి,రైతులు ఉన్నారు.

ఉపాధి హామీ బకాయిలు విడుదల చేయాలి

విశాలాంధ్ర-చీమకుర్తి : కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ నిధులను తగ్గించే ప్రయత్నం చేస్తుందని దానిని వ్యతిరేకించాలని వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు కంకణాల వెంకటేశ్వర్లు అన్నారు. 200రోజులు పనులు కల్పించాలి ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా చీమకుర్తి ఎంపీడీవో కార్యాలయం ముందు ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా మండల కార్యదర్శి కంకణాల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకానికి నిధులు తగ్గించి చట్టాన్ని నిర్వీర్యం చేసేటువంటి పని చేస్తుందని విమర్శించారు.చీమకుర్తి మండలంలో ఉపాధి పనులు ప్రారంభించాలని,3-5 వారాలు బకాయిలు వెంటనే చెల్లించాలని,కేంద్ర బడ్జెట్లో 2 లక్షల కోట్ల రూపాయలు నిధులు కేటాయించి 200 రోజులు పనులు 600 రూపాయలు కూలిని పెంచాలని డిమాండ్ చేశారు అనంతరం ఎంపీడీవో కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు జి. చెన్నకేశవులు,డి. వెంకట్రావు,ఎం. మంజయ్య,కే. ప్రభుదాసు,అబ్రహం, ఎరిమియా, ఎస్. ఆదాము పాల్గొన్నారు.

విద్యార్థులకు నోట్ పుస్తకాలు పంపిణీ

విశాలాంధ్ర-సింగరాయకొండ : కందుకూరు పట్టణానికి చెందిన జంగాల ప్రవలిక, పుష్పలత సహకారంతో సింగరాయకొండ రోటరీ క్లబ్ కార్యదర్శి న్యాయ సేవా సహాయకులు పంతగాని వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో సోమవారం స్థానిక సుందర్ నగర్ లో నూతనంగా గిరిజనుల చిన్నారులకు ఏర్పాటు చేసిన ప్రభుత్వ పాఠశాలలో నోటు పుస్తకాలు పంపిణీ చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు అంబటి బ్రహ్మయ్య ఈ సందర్భంగా మాట్లాడుతూ మంత్రి శ్రీ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి సహకారంతో తానే స్వయంగా ఆసక్తి కనపరిచి గిరిజన ప్రాంత చిన్నారుల విద్యాభివృద్ధి చేయాలనే దృఢ సంకల్పంతో ఈ పాఠశాలను ప్రారంభం చేశారని అన్నారు. 33 మంది పిల్లలతో కొద్దిపాటి మౌలిక వసతులతో పాఠశాలను నిర్వహిస్తున్నామన్నారు. విద్యార్థులకు స్టేషనరీ పంపిణీ చేసిన దాతలకు కృతజ్ఞతలు తెలియజేశారు.కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఆర్. డి. జయకుమార్, రాంబాబు పాల్గొన్నారు.

కుసుమ కుమార్‌కు సన్మానం

విశాలాంధ్ర-సీఎస్‌పురం : ప్రపంచ కమ్మసంఘం రూపకర్త జెట్టి కుసుమకుమార్‌ను కాకతీయ కమ్మసత్రం అధ్యక్షులు శ్రీ నారాయణస్వామి దేవస్థానం మాజీ చైర్మన్ పాములపాటి మాధవప్రసాద్ ఘనంగా సన్మానించారు. కమ్మ సంఘం గ్లోబల్ సమ్మిట్ 2024 హైదరాబాదులోని జరిగిన కార్యక్రమం సోమవారంతో ముగిసింది. ఈ సందర్భంగా కేజీఎఫ్ వ్యవస్థాపకులు జెట్టి కుసుమకుమార్‌ను మాధవప్రసాద్ సన్మానించి నారాయణస్వామి చిత్రపటాన్ని బహుకరించారు. ఈ సందర్భంగా జెట్టి కుసుమకుమార్‌ను జిల్లాలోని ప్రసిద్ధి పుణ్యక్షేత్రమైన శ్రీ నారాయణస్వామి దేవస్థానంను సందర్శించాలని కోరడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొంపల్లి సత్య, విజయవాడ మేయర్ శ్రీధర్, కెఎంకె అధినేత కర్ణాటక కమ్మసంఘం అధ్యక్షులు గార్లపాటి రామకృష్ణ, వెంకటరావు, మల్లికార్జున, పూర్ణచంద్రరావు, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

నాగేంద్రబాబును కలిసిన జనసేన నాయకులు

విశాలాంధ్ర-సీఎస్‌పురం : మంగళగిరి జనసేన కేంద్ర కార్యాలయంలో జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొణిదల నాగబాబును కనిగిరి నియోజకవర్గ జనసేన నాయకులు సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కనిగిరి నియోజకవర్గంలో ఫ్లోరిన్ సమస్య తీవ్రంగా ఉందని ఆయన దృష్టికి తీసుకెళ్లగా స్పందించిన నాగబాబు మాట్లాడుతూ ఫ్లోరిన్ సమస్యను పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి యలమందల రహిముల్లా, సీఎస్‌పురం మండల జనసేన అధ్యక్షులు జానపాటి రాజశేఖర్, పామూరు మండల అధ్యక్షులు దర్శి ఏడుకొండలు, పీసీపల్లి మండల జనసేన అధ్యక్షులు బండారు రాజు, కనిగిరి జనసేన పార్టీ అధ్యక్షులు ఇండ్ల రమేష్, వెలిగండ్ల ప్రవీణ్‌కుమార్, హెచ్‌ఎంపాడు ఆళ్లపాటి వెంకటరావులు పాల్గొన్నారు.

ద్విచక్ర వాహనదారుడు హెల్మెట్ ధరించాలి

విశాలాంధ్ర-సీఎస్‌పురం : ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని స్థానిక ఎస్ఐ ప్రేమ్‌కుమార్ అన్నారు. సోమవారం హెల్మెట్ ధరించడంపై అవగాహన కార్యక్రమం స్థానిక బస్టాండ్ సెంటర్‌లో జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఐ ప్రేమ్‌కుమార్ మాట్లాడుతూ మద్యం తాగి వాహనాలు నడపరాదని, అలాగే మోటర్ సైకిల్‌పై మితిమీరిన వేగంతో నడపవద్దని అన్నారు. ఇద్దరికి మించి ప్రయాణించకూడదని అన్నారు. మోటారు సైకిల్ నడిపే ప్రతి ఒక్కరూ, కారు నడిపే టప్పుడు సీటు బెల్టు తప్పక ధరించాలన్నారు. వాహనాలపై నెంబర్ తప్ప ఏ ఇతర ఫోటోలు కాని, రాజకీయ నాయకుల ఫోటోలు కానీ ఉండకూడదని అన్నారు. ఎవరైనా చట్టాన్ని అతిక్రమించి రూల్స్ పాటించకపోతే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వాహన దారుల బస్టాండ్ సెంటర్‌లో ఎక్కడ పడితే అక్కడ పార్కింగ్ చేయరాదన్నారు. వాహనాలు నడిపేటప్పుడు ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడపవద్దని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో హ్యూమన్‌రైట్స్ అధ్యక్షులు షేక్ గౌష్‌బాషా, షేక్ నాయబ్‌రసూల్, స్థానిక పోలీసు సిబ్బంది, వాహనదారులు పాల్గొన్నారు.

రెండో బైపాస్ రింగ్ రోడ్డు ఎంతో అవసరం

శాసనసభ సమావేశంలో ప్రస్తావించాలని

ఎమ్మెల్యేలకు నగర ప్రజలు విజ్ఞప్తి

విశాలాంధ్ర-ఒంగోలు : ఒంగోలు నగరానికి రెండో బైపాస్ రోడ్డు నిర్మాణం ఎంతో అవసరం. నగర జనాభా, కొత్త కొత్త కాలనీలు చుట్టు ప్రక్కల ఊర్లు రోజుకు రోజు విస్తృతంగా పెరుగుతుంది. దానితో పాటు వాహనాలు, కాలేజీలు, వ్యాపార సంస్థలు ఎన్నో వస్తున్నాయి. దానికి తగ్గట్టుగా ఆవుటర్ రింగ్ రోడ్డు ఏర్పాటు చెయ్యగలిగితే ఒంగోలు నగరం ఇంకా అభివృద్ధి జరగడానికి అవకాశం ఉంటుంది. గతంలో త్రోవగుంట కిమ్స్ ఆసుపత్రి నుంచి ముక్తి నూతలపాడు, కొప్పోలు మీదుగా కార్గిల్ పెట్రోల్ బంగ్ వరకు 5 కిలోమీటర్ల బైపాస్ నిర్మాణం పూర్తి చేసి రాకపోకలు జరుగుతున్నాయి. ఇప్పుడు నగరంలో పాత బైపాస్ రోడ్డు మీద కూడ రాకపోకలు నిలిచిపోయాయి. కొంత ట్రాఫిక్ సమస్య తీరింది. అయితే పడమర రెండో వైపు నుంచి వచ్చే వాహనాలు ట్రాఫిక్ సమస్య చాల పెద్దగా ఉంది . అలాగే రెండో వైపు అభివృద్ధి జరగాలి అంటే రెండో బైపాస్ ఎంతైనా అవసరం ఉంది. గతంలో ఒక సర్వే కూడ పూర్తి చేసి ఉన్నతాధికారులు దగ్గర ఉంది . కొత్త పల్లి డొంక నుంచి ఎళ్ళూరు, ఇంజినీరింగ్ కాలేజీ ప్రక్కన నుంచి సూరారెడ్డి పాలెం వరకు ప్రపోజల్ మరియు సర్వే కూడ పూర్తి చేసింది ప్రభుత్వం .షూమారు 12 నుంచి 14 కిలోమీటర్లు ఉంటుంది .ప్రభుత్వం దగ్గర కొలతలు రికార్డు అయి ఉంది . ఇక్కడ ఇంకో విషయం కొత్త పల్లి డొంక నుంచి ఎళ్ళూరు వరకు ప్రభుత్వ భూములు ఉన్నాయి దాని తరువాత ప్రైవేట్ భూములు ఉన్నాయి .దాని వరకు ఎస్టిమేషన్ వేసి ప్రభుత్వం చేపట్ట గలిగితే బాగుంటుంది. రాబోయే కాలంలో పేర్నమిట్ట లో ఉన్న టంగుటూరి ప్రకాశం పంతులు యూనివర్సిటీ , రెండు మూడు ఇంజనీరింగ్ కళాశాలలు, చీమకుర్తి గ్రానైట్ వలన చాల అనుబంధ సంస్థలు, ఫ్యాక్టరీలు ఈ పాటికి ఉన్నాయి. గ్రానైట్ ట్రాలీ లు లారీలు, కంకర్ టిప్పర్‌లు ఇసుక ట్రాక్టర్ లు వలన కర్నూల్ రోడ్డు బైపాస్ రోడ్డు వేసిన వీటివలన చాల పెద్ద ఎత్తున ట్రాఫిక్ సమస్య ఉంది . ఇప్పటికి చాల ప్రమాదాలు జరుగుతున్న ఉన్నాయి. ఈ రెండో బైపాస్ వేయ్యగలితే చాల పెద్ద ట్రాఫిక్ సమస్య పరిష్కారం అవుతుంది. అలాగే అందరికి ప్రయాణం చేసే సమయం మరియు ఖర్చు కూడ తగ్గుతుంది. ఒంగోలు నగరం ఇంకా విస్తరించడానికి అవకాశం ఉంటుంది. కొత్త కొత్త సమస్థలు రావడానికి ఉన్న ఊర్లు ,కాలనీ లు కి సౌకర్యాలు రావడానికి అవకాశం ఉంటుంది .ఈ సమస్య పరిష్కారం కావాలి అంటే రాష్ట్ర శాసనసభ సమావేశం లో రాష్ట్ర మంత్రివర్యులు స్వామి,గొట్టిపాటి రవికుమార్, అలగే ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్దన్, సంతనూతలపాడు శాసన సభ్యులు బి ఎన్ విజయకుమార్ అసెంబ్లీ సమావేశాలు లలో నార్త్ బైపాస్ రోడ్డు అంశంపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకొని రావాలని నగర ప్రజలు కోరుతున్నారు. అలాగే కేంద్ర మంత్రి దృష్టికి ఒంగోలు పార్లమెంట్ సభ్యుడు మాగుంట శ్రీ నివాసులురెడ్డి ప్రయత్నం చేయాలని కోరుతున్నారు . రాబోయే కాలంలో కందుకూరు నియోజకవర్గం ఒంగోలు జిల్లాలో కలిపితే రామయ్య పట్నం ఫోర్ట్ కి వాహనాలు వెళ్ళడానికి సులభంగా ఉంటుంది. ఇద్దరూ మంత్రి వర్యుల ప్రయత్నం మీద ఒంగోలు నగరం అభివృద్ధి చెందడానికి అవకాశం ఉంటుంది దానితో పాటు మూడు నాలుగు నియోజకవర్గలు అభివృద్ధి అవడానికి అవకాశం ఉంటుంది. ఒంగోలు నగరంలో ప్రజలు అభివృద్ధి కోసం ఎదురు చూస్తున్నారు. దానిలో భాగంగా రెండో బైపాస్ రింగ్ రోడ్డు సమస్య కూడ ఒకటి నగర ప్రజలు ఎదురు చూస్తున్నారు ఆలోచన చెయ్యాలి. ఈ ఐదుగురుకి ఇప్పుడు మంచి అవకాశం ఇచ్చారు ప్రజలు దానిని ప్రజల ఆశలను నేరవేరుస్తారని ఆశిద్దాం . ఈ శాసనసభ సమావేశాలలో ప్రత్యేక అంశం గా తీసుకొని ఆమోదించలని నగర ప్రజలు, చూట్టు ప్రక్కల గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

వాహనదారులకు హెల్మెట్ తప్పనిసరి

ఎస్ఐ బ్రహ్మనాయుడు

విశాలాంధ్ర-నాగులుప్పలపాడు : వాహదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని ఎస్సై బ్రహ్మనాయుడు అన్నారు. సోమవారం ఎస్సై బ్రహ్మనాయుడు మాట్లాడుతూ మద్యం తాగి వాహనాలు నడపరాదు అలాగే మోటార్ సైకిల్ మీద ఇద్దరికి మించి ప్రయాణించకూడదు అలాగే ట్రిపుల్ రైడింగ్ చేయరాదు అన్నారు. మోటార్ సైకిల్ నడిపే ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించాలని హెచ్చరించారు మోటార్ సైకిల్ పై కానీ ఆటోలపై కానీ కారుల మీద కానీ ప్రతి వాహనంపై ఆర్టీవో అధికారి అందజేసినటువంటి నంబర్ ప్లేట్లను తప్పనిసరిగా వాడాలి అని అన్నారు. అలా కాకుండా ఎలాంటి గుర్తులు గాని చిహ్నాలు గాని ఫలానా తాలూకా అని కానీ రాయకూడదు అలా రాసిన యెడల చట్టపరిమైన చర్యలు తీసుకోబడును అని హెచ్చరించారు. వ్యాపారస్తులు షాపులు ముందు గాని రోడ్లు మీద గాని వాహనాలు పార్కింగ్ చేపించకూడదని అన్నారు. అలాగే మాదకద్రవ్యాలు సేవించడం గాని, పేకాట, క్రికెట్ బెట్టింగ్, కోడిపందాలు, వేయకూడదని తెలిపారు.

అలా చేసిన ఎడల స్థానిక పోలీస్ స్టేషన్ 9121102134 నెంబర్ కు తెలియజేయవలసిందిగా ఆయన కోరారు. అలాగే సైబర్ నేరాల గురించి అప్రమత్తంగా ఉండి ఫోన్లో వచ్చే లింకులు ఓపెన్ చేయకూడదు అని అన్నారు. అలాగే మీ ఫోన్ కు వచ్చిన ఓటీపీలు ఇతరులకు చెప్పకుండదు అలా కాకుండా ఓటీపీ తెలపమని వచ్చిన యెడల టోల్ ఫ్రీ నెంబర్ 1930కు సంప్రదించాలని ఎస్సై తెలిపారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తత అవసరం

జన విజ్ఞాన వేదిక జిల్లా ఉపాధ్యక్షులు డాక్టర్ శరత్

విశాలాంధ్ర-మార్కాపురం : జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో స్థానిక శ్రీ విద్య కోచింగ్ సెంటర్‌లో సోమవారం సీజనల్ వ్యాధులపై అవగాహన సదస్సు జన విజ్ఞాన వేదిక పట్టణ ఉపాధ్యక్షులు చెక్కిలం శ్రీధర్ అధ్యక్షతన జరిగింది. ముఖ్యఅతిథిగా విచ్చేసిన జనవిజ్ఞాన వేదిక జిల్లా ఉపాధ్యక్షులు డాక్టర్ బి శరత్ మాట్లాడుతూ వర్షాకాలం సీజన్ ప్రారంభం కావడంతో సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. డెంగీ మలేరియా వంటి వ్యాధులు దోమల వల్లే వస్తాయన్నారు. జనవిజ్ఞాన వేదిక జిల్లా నాయకులు ఏనుగుల రవికుమార్ మాట్లాడుతూ మూఢనమ్మకాలను పారద్రోలాల న్నారు. జన విజ్ఞాన వేదిక జిల్లా కార్యవర్గ సభ్యులు ఉదయగిరి వెంకట్రావు మాట్లాడుతూ నైతిక విలువలు పాటిస్తూ క్రమశిక్షణతో మెలగాలన్నారు. ఆరోగ్య విషయాలపై ముందుగానే దృష్టి సారించాలన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ నాయకులు ఆర్ విప్లవ కుమార్, వి నందగోపాల్, భవాని పాల్గొన్నారు.

పి.యం. కౌశల్ వికాస్ యోజన పథకం కింద

యువతకుశిక్షణపై మాగుంట ప్రశ్న

విశాలాంధ్ర-ఒంగోలు : ప్రధానమంత్రి కౌశల్ వికాస్ యోజన పథకం క్రింద దేశం మరియు రాష్ట్రంలో యువతకు శిక్షణా కోర్సులు ఏర్పాట్లు, గత ఐదు సంవత్సరాలలో నమోదు కాబడిన విద్యార్థులు, సెంటర్లకు కేటాయించిన నిధులు, , ఈ పథకం గురించి ప్రజలకు తెలియజేసే కార్యక్రమాల గురించి కేంద్ర చర్యల ప్రస్తుత పార్లమెంటు సమావేశాలలో ఒంగోలు పార్లమెంటు సభ్యులు, మాగుంట శ్రీనివాసులురెడ్డి ప్రశ్నించారు. దీనికి కేంద్ర నైపుణ్యాభివృద్ధి మరియు వ్యవస్థాపకత (స్వతంత్ర) సహాయక మంత్రి, జయంత్ చౌదరి సమాధానమిస్తూ ప్రధానమంత్రి కౌశల్ వికాస్ యోజన పథకం క్రింద దేశంలోని యువతకు శిక్షణా కోర్సులు కల్పించుటకు ధృడమైన వాటాదార్ల వ్యవస్థ స్థాపించబడినదని, జాతీయ మరియు అంతర్జాతీయ సమగ్ర నైపుణ్య అంచనాలను నిర్ధారించడానికి మరియు ఆధ్యయనం చేయడానికి జాతీయ నైపుణ్యాభివృద్ధి కార్పొరేషన్ పలు చర్యలు తీసుకుంటున్నదని తెలిపారు.ఈ పథకం క్రింద, అన్ని శిక్షణా కోర్సులు జాతీయ అర్హత రిజిస్టర్ నుండి తీసుకోబడి, పరిశ్రమల సంప్రదింపులతో అభివృద్ధి చేయబడునని,ఈ పథకం గురించి ప్రజలకు అన్ని మాధ్యమాల ద్వారను, సోషల్ మీడియా మాధ్యమాల ద్వారను మరియు ప్రభుత్వ మరియు ప్రైవేటు న్యూస్ ఏజెన్సీస్‌ల ద్వా రాను తెలియజేయడం జరుగుతున్నదని తెలిపారు. దేశంలో 51,47,090 మంది మరియు ఆంధ్రప్రదేశ్ లో 31-04-2024 నాటికి 1,13, 884 మంది అభ్యర్థులు నమోదయ్యారని, ఈ పథకం కింద నేరుగా జిల్లాలకు నిధులు,రాష్ట్రాలవారీగా కేటాయించబడునని కేంద్ర మంత్రి తెలియజేశారు.

బోధనోపకరణాల ప్రదర్శన

విశాలాంధ్ర - చీరాల : కేంద్ర ప్రభుత్వ విద్యా శాఖ,సమగ్ర శిక్ష వారి ఆదేశాల మేరకు వారం రోజుల శిక్షా సప్తాహ్ కార్యక్రమాన్ని పేరాల ఆంధ్రరత్న పురపాలకోన్నత పాఠశాలలో సోమవారం ప్రధానోపాధ్యాయులు బి.సాల్మన్ రాజు ప్రారంభించారు.తొలిరోజు బోధనోపకరణాల ప్రదర్శన నిర్వహించారు.ఈ కార్యక్రమం వారం రోజుల పాటు నిర్వహిస్తమని 2020 నూతన జాతీయ విద్యా విధానం అమల్లోకి వచ్చి నాలుగు సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగుడికి ఆర్థిక సాయం

విశాలాంధ్ర - రేపల్లె : చెరుకుపల్లి గ్రామానికి చెందిన కొర్నిపాటి చలమయ్య దివ్యాంగుడు వారి తల్లిదండ్రులు మంగళగిరి కేంద్ర కార్యాలయంలో మీ భద్రత మా బాధ్యత కార్యక్రమంలో సీఎంనారా చంద్రబాబు నాయుడును కలిసి చలమయ్య గురించి తెలియచేయడం జరిగిందని రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ సోదరుడు అనగాని శివప్రసాద్ తెలిపారు.సీఎం నారా చంద్రబాబు నాయుడు వెంటనే స్పందించి వారికీ రూ.50,000లు ఆర్థిక సహాయం పంపగా వాటిని అనగాని శివప్రసాద్ చలమయ్య తల్లిదండ్రులకు అందచేశారు.

నూతన చట్టాలపై అవగాహన

విశాలాంధ్ర - చీరాల : ఉన్నత న్యాయస్థానాల ఆదేశాల మేరకు చీరాల మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో స్థానిక ఈపూరుపాలెం కూరగాయల మార్కెట్ కూడలిలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో హెల్మెట్ వాడకంపై అవగాహనతో పాటు మారిన నూతన చట్టాల కనుగుణంగా హెల్మెట్ లేని వాహనదారులకు భారీగా జరిమానాలు విధించబోతున్నారని,డ్రంక్ అండ్ డ్రైవింగు,ట్రిపుల్ రైడింగ్, మైనర్ల రైడింగ్,రెక్లెస్ డ్రైవింగ్,బైక్ రేసింగ్,సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయుట తదితర అంశాల గురించి వాటికి విధించబోయే జరిమానాల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో న్యాయవాది సీహెచ్ రామారావు,సోషల్ వర్కర్ పి.యల్.వి.యస్.డి మతీన్, ఈపూరుపాలెం పోలీసు స్టేషన్ సిబ్బంది,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

నేడు సమాచార హక్కు చట్టంపై అవగాహన సదస్సు

విశాలాంధ్ర - చీరాల రూరల్ : చీరాల మండల పరిషత్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో సమాచార హక్కు చట్టంపై అవగాహన సదస్సు నిర్వహించనున్నట్లు మండల వ్యవసాయాధికారి ఐ.సుమతి తెలిపారు.ఈ సదస్సును ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఆర్.టీ.ఐ పౌర సమాచార కమిషనర్ డా.చావలి సునీల్ ఉత్తర్వుల మేరకు బాపట్ల జిల్లా వ్యవసాయ అధికారి వై.రామక్రిష్ణ ఆదేశాను సారం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సమాచార హక్కు చట్టం - 2005 పై నిర్వహించ నున్న ఈ సదస్సుకు మండల స్థాయి అధికారులు,గ్రామ స్థాయి అధికారులు,సిబ్బంది,ప్రజలు, ప్రజాప్రతినిధులు హాజరు కావాలని కోరారు.

భూఆక్రమణ, ఇసుక అక్రమ రవాణాను అరికట్టాలి

కలెక్టర్ జె.వెంకట మురళి

విశాలాంధ్ర - బాపట్ల : భూ ఆక్రమ ణలు,ఇసుక అక్రమ రవాణా పూర్తిగా అరికట్టాలని అధికారులను జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం సోమవారం స్థానిక కలెక్టరేట్‌లో కలెక్టర్ అధ్యక్షతన జరిగింది.జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన అర్జీదారులు వినతిపత్రాల ద్వారా తమ సమస్యలు పరిష్కరించాలని కలెక్టర్‌ను వేడుకున్నారు.83 అర్జీలు నమోదు అయ్యాయి .తన పరిధిలో ఉన్న వాటికి అక్కడికక్కడే ఆయన పరిష్కార మార్గం చూపారు.వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మండల స్థాయి అధికారులతోనూ అప్పటికప్పుడే మాట్లాడి పరిశీలనకు ఆదేశించారు. మరి కొన్నింటిని విచారించాలని సూచించారు.ప్రభుత్వ భూమి ఆక్రమణకు గురవుతుంటే అధికారులు పట్టించుకోకపోవడం ఏమిటని పలువురు తహసీలార్లను జిల్లా కలెక్టర్ మందలించారు. ఆరోపణలపై విచారించి చర్యలు తీసుకోవాలని డిఆర్‌ఓను ఆదేశించారు.ప్రభుత్వ భూములను సంరక్షించాల్సిన బాధ్యత తహసీల్దార్‌లు,ఆర్డీవోలపై ఉందన్నారు. నిర్లిప్తంగా వ్యవహరించే అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.బాపట్ల జిల్లాను అభివృద్ధి చేయడానికి ప్రతిపాదించిన ప్రాజెక్టులపై అధికారులు మూడు రోజుల్లో నివేదిక ఇవ్వాలని చెప్పారు. సాగర్ మాల కింద ఆక్వా పార్కు,హార్బర్లు, బాపట్ల నుంచి చీరాల వరకు టూరిజం హబ్ ఏర్పాటుపై నివేదిక ఇవ్వాలన్నారు.చిన్నగంజాం ఫిషింగ్ హార్బర్ ఏర్పాటు ప్రతిపాదనలు పంపాలన్నారు.అలాగే చీరాలలో మెగా టెక్స్ టైల్స్ పార్కు అభివృద్ధి, రైల్వే ఓవర్ బ్రిడ్జి, రైల్వే అండర్ పాస్‌ల నిర్మాణం ఏ ఏ ప్రాంతాల్లో అవసరమో వాటిపై నివేదిక ఇవ్వాలన్నారు.సంబంధిత నివేది కలు స్థానిక పార్లమెంట్ సభ్యులు ద్వారా కేంద్ర ప్రభుత్వం దృష్టికి వెళ్తాయన్నారు.పత్రికలలో ప్రచురి తమయ్యే కథనాలను అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి వాస్తవాలను గుర్తించాలన్నారు. సి.సి.ఆర్.సి కార్డుల జారీలో అధికారులు నిర్లప్తం చేయరాదని జిల్లా సంయుక్త కలెక్టర్ బి.సుబ్బారావు అన్నారు. తహసీల్దార్లు చిత్తశుద్ధితో పనిచేయాల న్నారు.సమస్యలపై వచ్చే ఫిర్యాదులను పరిశీలించి వాటికి తక్షణమే పరిష్కార మార్గం చూపాలని ఆయన సూచించారు.ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి సిహెచ్ సత్తిబాబు,బాపట్ల ఆర్డీఓ జి.రవీందర్, అధికారులు పాల్గొన్నారు.

చంద్రబాబు,పవన్ చిత్రపటాల పంపిణీ

విశాలాంధ్ర - యద్దనపూడి : మండల పరిధిలోని ప్రభుత్వ కార్యాలయాలలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ఫోటోలను యద్దనపూడి మండల టీడీపీ అధ్యక్షుడు నల్లపునేని రంగయ్య చౌదరి ఆధ్వర్యంలో మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో పంపిణీ చేశారు. తెలుగుదేశం,జనసేన,బిజెపి కూటమి ప్రభుత్వం మారినందున ఆ పార్టీల నాయకుల ఫొటోలను అందజేశారు.సందర్భంగా మండల అధ్యక్షుడు రంగయ్య చౌదరి మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు అన్ని ప్రభుత్వ కార్యాలయం ఫొటోలు అందజేసినట్లు అనంతరం మండలంలోని తహసీల్దార్ నాగరాజు రిటైర్ అవ్వడంతో ఆయనను టీడీపీ అధ్యక్షుడు నల్లపునేని రంగయ్య చౌదరి,కనపర్తి నాగేశ్వరరావు,గుదే తారక రామారావు,కొరటాల వంశీకృష్ణ ,కోయ సతీష్, కర్లపూడి నారాయణస్వామి, సింగ్ చంద్రశేఖర్,ఈరప్పనేని వాసు, వంకాయలపాటి సుబ్బారావు,సూరిశెట్టి శ్రీనివాస రావు,షేక్ బాజీ,కొండల రాయుడు,సతీష్ మండల జడ్పీటీసీ చుండి లక్ష్మీనారాయణమ్మ,గన్నవరం ఎంపీటీసీ గొట్టిపాటి సతీష్ కుమార్,మండల విద్యా శాఖ అధికారి చిలుకూరి గోపీ పాల్గొన్నారు.

బీసీ గురుకుల పాఠశాల తనిఖీ

విశాలాంధ్ర - నిజాంపట్నం : నిజాంపట్నం మహాత్మ జ్యోతి బాపులే బీసీ గురుకుల పాఠశాల, కళాశాలను సోమవారం నిజాంపట్నం జడ్పీటీసీ సభ్యులు నర్రా సుబ్బయ్య ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు.ఈ సందర్భంగా గురుకులం ఆవరణలోని పరిసరాలు,విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలను పరిశీలించి విద్యార్థులతో మాట్లాడారు.అనంతరం ప్రిన్సిపాల్ లేకపోవడంతో ఉపాధ్యాయులతో అయన సమావేశమయ్యారు. గురుకులంలో ఏమైనా సమస్యలు ఉన్నాయా అని వారిని అడిగి తెలుసుకున్నారు.గురుకులంలోని వంటశాల భవనం శిధిలావస్థకు చేరి పెచ్చులు ఊడి పడుతున్నాయని,అదనపు టాయిలెట్స్ ఏర్పాటు చేయాలని, పూర్తిస్థాయి మంచినీటి వసతి కల్పించాలని తదితర సమస్యలను ఆయనకు వివరించారు.స్పందించిన అయన గురుకులంలో నెలకొని ఉన్న సమస్యలు, ఇతర సౌకర్యాలు కల్పనపై మంత్రి అనగాని సత్యప్రసాద్ దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.విద్యార్థులకు మెరుగైన విద్యను బోధించాలని,నాణ్యమైన రుచికరమైన భోజనంను విద్యార్థులకు అందించాలని సూచించారు.ఈ విషయంలో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని చెప్పారు.బీసీ గురుకులంలో చాలా సమస్యలు ఉన్నాయన్న విషయాన్ని ప్రిన్సిపాల్ ఎప్పుడు తన దృష్టికి తీసుకురాలేదని చెప్పారు.అలాగే ప్రిన్సిపాల్ పని తీరు సరిగా లేదని,పద్ధతి మార్చుకోవాలని చెప్పారు.అయన వెంట నరసింహమూర్తి, కొనికి వెంకట్రావు, పోలిరాజు, మణి తదితరులు ఉన్నారు.

వెలిగండ్ల పాఠశాలలో శిక్ష సప్తాహ్

విశాలాంధ్ర-వెలిగండ్ల : మండలంలోని వెలిగండ్ల ప్రాథమిక పాఠశాలలో ప్రకాశం జిల్లా డీఈవో, ఏపీసి ప్రకాశం జిల్లా వారి ఆదేశాల మేరకు శిక్ష సప్తాహ్ కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ఎంఈఓ దాసు ప్రసాద్ మాట్లాడుతూ ప్రకాశం జిల్లా టి ఎల్ ఎం స్టాల్స్ ను ఏర్పాటు చేసి విద్యార్థులకు అవగాహన కల్పించే విధంగా ఉందని అన్నారు ఈ క్రమంలో మొగులూరు పాఠశాల ప్రధానోపాధ్యాయులు టి ఎల్ ఎం లను పరిశీలించారు ప్రధానోపాధ్యాయులు మేరీఫ్లోరెన్సీ అభినందించారు స్కూల్ చైర్మన్ లు, సిఆర్ఎంటి కొండల రాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఎస్పీని కలిసిన ఎమ్మెల్యే వేగేశన

విశాలాంధ్ర - బాపట్ల : నూతనంగా బాపట్ల జిల్లా ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన ఎస్పీ తుషార్ డూడిని నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ ఎస్పీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి దుశాలలతో సత్కరించారు.ఈ సందర్భంగా జిల్లాలో శాంతి భద్రతలు పరిరక్షించాలని గంజాయి,నాటుసార నిర్మూలనకు పటిష్ట చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే వేగేశన ఎస్పీని కోరారు.

వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలి:డాక్టర్ ఎన్.చంద్రిక

విశాలాంధ్ర - పిట్టలవానిపాలెం : గ్రామాల్లో 104 ద్వారా అందిస్తున్న వైద్య సేవలను గ్రామప్రజలు సద్వినియోగం చేసుకోవాలని చందోలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు డాక్టర్ ఎన్.చంద్రిక సూచించారు.మండలంలోని చందోలు సచివాలయం- 1లో సోమవారం 104 మెడికల్ క్యాంపును నిర్వహించారు. ఈ మెడికల్ క్యాంపులో వైద్యురాలు డాక్టర్ ఎన్.చంద్రిక గ్రామ ప్రజలకు వైద్య సేవలు అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వైద్యశాలలకు వెళ్ళ లేని వారి సౌకర్యార్థం గ్రామాల్లోనే 104 మెడికల్ క్యాంపులను నిర్వహించి వైద్య సేవలు అందిస్తున్నామని చెప్పారు.గ్రామ ప్రజలు ఈ మెడికల్ క్యాంపులను సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం విజయలక్ష్మి,ఆశా వర్కర్లు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.